http://www.agnidharanews.com

# అగ్నిధార

మంగళవారం 1 జూలై 2025

నిజాలు నిప్పు కణిక

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828







# పాశమైలారంలో పేలిన రియాక్టర్

ఫ్యాక్టరీ పేలుడులో 12 మంది మృతి

శిథిలాల కింద మరికొంతమంది కార్మికులు!

ఫ్యాక్టరీలో చెల్లాచెదురుగా పడిపోయిన కార్మికులు

పేలుడు ధాటికి కుప్పకూలిన రియాక్టర్ షెడ్

శిథిలాల కింద మరికొంతమంది కార్మికులు!

పాశమైలారంలో పరిశ్రమ వద్ద ఉద్రిక్తత..

భారీగా పోలీసులు మోహరింపు

పరిశ్రమలోకి చొచ్చుకెళ్లేందుకు కార్మికుల కుటుంబాలు యత్నించాయి

తమ వారి ఆచూకీ తెలపాలంటూ బంధువులు ఆవేదన

3

## క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి

పాశమైలారం ఘటనపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి..

సంగారెడ్డి జిల్లా పాశమైలారంలో భారీ పేలుడు ఘటన

సిగాచీ రసాయన పరిశ్రమలో పేలిన రియాక్టర్

ప్రమాదంలో 8 మంది కార్మికులు దుర్మరణం

ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విచారం, అధికారులకు ఆదేశాలు






# 'మీకో దండం.. మీ పార్టీకో దండం'

- బీజేపీకి రాజాసింగ్ రాజీనామా
- రాంచందర్‌రావుకు పార్టీ పగ్గాలు అప్పగించడంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నా
- బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ వేయాలనుకున్నా
- కానీ, నా మద్దతుదారుల్ని బెదిరించారు.
- నామినేషన్ వేయడానికి వస్తే.. వేయనివ్వలేదు.
- తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలని ఎంతో పోరాడాం.

## శాంతి భద్రతలు, దేశ రక్షణ విషయంలో

# రాజీ పడే ప్రసక్తే లేదు

- కేంద్రమంత్రి అమిత్ షాపై టీపీసీసీ చీఫ్ ఫైర్
- దేశంపై దాడి చేసిన టెర్రరిస్టుల విషయంలో బీజేపీ ఎలాంటి ధోరణి వ్యవహరించిందో అంతా చూశారు
- కాంగ్రెస్ పార్టీ నక్సల్స్‌ను ప్రోత్సహిస్తుందని కేంద్ర మంత్రి చెప్పడం విడ్డురంగా ఉంది
- ఆపరేషన్ కగార్ విషయంలో నక్సల్స్‌తో చర్చలు జరపాలని కోరడం తప్పా
- పాకిస్తాన్‌తో యుద్ధం చేసి ట్రంప్ చెప్తే మధ్యలో ఆపేశారు



హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ గురించి కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నక్సల్స్‌ను ప్రోత్సహిస్తుందని కేంద్ర మంత్రి చెప్పడం విడ్డురంగా ఉందన్నారు. ఆపరేషన్ కగార్ విషయంలో నక్సల్స్‌తో చర్చలు జరపాలని కోరడం తప్పా అని ప్రశ్నించారు. దేశంపై దాడి చేసిన టెర్రరిస్టుల విషయంలో బీజేపీ ఎలాంటి ధోరణి వ్యవహరించిందో అంతా చూశారన్నారు. 'ట్రంప్ ఆదేశిస్తే.. టెర్రరిస్టుల విషయంలో వెనకడుగు వేసిన మీరా మమ్మల్ని విమర్శలు చేసేది' అంటూ ఫైర్ అయ్యారు. శాంతి భద్రతలు, దేశ రక్షణ విషయంలో కాంగ్రెస్ రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పాకిస్తాన్‌తో యుద్ధం చేసి ట్రంప్ చెప్తే మధ్యలో ఆపేశారని దుయ్యబట్టారు. దేశ పౌరులు లెఫ్ట్ ఉద్యమంలో ఉంటే వారితో సీజ్ ఫైర్ చేసి వారితో ఎందుకు చర్చలు జరపరని ప్రశ్నించారు. కేంద్రంలో - మిగతా 3లో



## పాశమైలారం ఘటన బాధాకరం

- ప్రధాని నరేంద్ర మోదీ
- చాలా మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం
- క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను
- మృతుల బంధువులకు పీఎంఎన్ఆర్ఎఫ్ నుండి రూ. 2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50,000 ఎక్స్ గ్రేషియా



## లలిత్‌మోదీకి సుప్రీంలో చుక్కెదురు

- చట్టం నిబంధనలను ఉల్లంఘించిన కేసులో లలిత్ మోదీకి ఈడీ రూ.10.65 కోట్ల జరిమానా
- బీసీసీఐ నిబంధనల ప్రకారం ఆఫీస్ బేరర్లు అధికారిక విధుల్లో ఉన్నప్పుడు సమస్య వస్తే ఆ సంస్థే వారికి నష్టపరిహారం చెల్లించాలి

# బీజేపీ హైకమాండ్ కీలక నిర్ణయం.. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు!

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎవరు అనే సస్పెన్స్‌కు తెర
- మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు పేరు బీజేపీ అధిష్టానం ఖరారు చేసినట్టు సమాచారం.
- అధ్యక్ష ఎన్నికకు పెద్దగా పోటీ లేకుండానే.. అందరి సమ్మతితో ఎన్నిక జరిపే విధంగా హైకమాండ్ ఈ నిర్ణయం
- రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు సంబంధించిన అంశంపై పార్టీ నాయకత్వం ఇప్పటికే సన్నాహక సమావేశం

హైదరాబాద్

తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎవరు అనే సస్పెన్స్‌కు తెరపడినట్టు తెలుస్తోంది. మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు పేరు బీజేపీ అధిష్టానం ఖరారు చేసినట్టు సమాచారం. ఈ మేరకు సోమవారం ఉదయం హైకమాండ్ నుంచి ఆయనకు ఫోన్ వచ్చినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం రెండు గంటలకు రామచందర్ రావు నామినేషన్ దాఖలు చేయనున్నారు. అధ్యక్ష ఎన్నికకు పెద్దగా పోటీ లేకుండానే.. అందరి సమ్మతితో ఎన్నిక జరిపే విధంగా హైకమాండ్ ఈ నిర్ణయం తీసుకుంది. మరోవైపు.. తెలంగాణలో బీజేపీలోని కీలక నేతలకు హైకమాండ్ నుంచి ఫోన్లు వచ్చినట్టు తెలుస్తోంది. ఉదయం 11 గంటలకు అధికారికంగా అధ్యక్ష అభ్యర్థికి సమాచారం ఇస్తామన్న హైకమాండ్ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో అందరూ అందుబాటులో ఉండాలంటూ పలువురు నేతలకు సమాచారం ఇచ్చారు. దీంతో, సదరు నేతలంతా 11 గంటలకు వచ్చే కాల్ కోసం ఎదురు చూస్తున్నట్టు సమాచారం. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు సోమవారం - మిగతా 3లో



## చైనీస్ కంపెనీతో ఒప్పందం..

హెచ్‌పీవీ9 వ్యాక్సిన్ ఉత్పత్తి చేయనున్న బయోలాజికల్ ఈ సంస్థ

# దేశవ్యాప్తంగా విస్తరించిన ఈ-పాస్‌పోర్ట్ సేవలు

ఏంటిది..? దీని వల్ల లాభాలేంటి..?

దేశంలో పాస్‌పోర్ట్ సేవల వ్యవస్థలో కేంద్ర ప్రభుత్వం ఒక విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుట్టింది. పాస్‌పోర్ట్ సేవా ప్రోగ్రామ్ (పీఎస్పీ) వెర్షన్ 2.0లో భాగంగా ఈ-పాస్‌పోర్ట్‌ను ప్రవేశపెట్టింది. పాస్‌పోర్ట్‌ల భద్రతను మెరుగుపరచడం, ఇంటర్నేషనల్ ప్రయాణాలను స్ట్రీమ్‌లైన్ చేయడం, నకిలీ, ట్యాంపరింగ్ నుంచి పాస్‌పోర్ట్ హోల్డర్ల వ్యక్తిగత డాటాను సంరక్షించడం ఈ ప్రాజెక్టు లక్ష్యం. ఇప్పటివరకు పైలట్ ప్రాజెక్టుగా కొద్ది నగరాలకే పరిమితమైన 'ఈ-పాస్‌పోర్ట్' సేవలను దేశవ్యాప్తంగా విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. 'పాస్‌పోర్ట్ సేవా ప్రోగ్రామ్ (పీఎస్పీ) 2.0' కింద ఈ అత్యాధునిక సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ గతవారం అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ కొత్త విధానం ప్రయాణికులకు పూర్తిస్థాయి డిజిటల్ ఇండియా అనుభూతిని అందిస్తుందని ఆయన పేర్కొన్నారు.




**ఏమిటీ ఈ-పాప్‌పోర్ట్?**

ఇది సంప్రదాయ పేపర్ డాక్యుమెంట్ వంటిదే. ఈ-పాస్‌పోర్ట్ కవర్‌పై బంగారు వర్ణపు చిన్న సింబల్ ఉంటుంది. సంప్రదాయ పాస్‌పోర్ట్‌లకు భిన్నంగా ఇందులో ఎలక్ట్రానిక్ చిప్ ఉంటుంది. రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ (ఆర్ఎఫ్ఐడీ) టెక్నాలజీతో ఈ-పాస్‌పోర్ట్ అనుసంధానమై ఉంటుంది. పాస్‌పోర్ట్ కవర్‌లో చిప్, యాంటెన్నా పొందుపరిచి ఉంటాయి. ఈ చిప్‌లోనే పాస్‌పోర్ట్ హోల్డర్ల వ్యక్తిగత, బయోమెట్రిక్ డాటా తదితర కీలకమైన వివరాలు నిక్షిప్తమై ఉంటాయి. తద్వారా అంతర్జాతీయ ప్రయాణాల సమయంలో అథెంటికేషన్ సులభతరం అవుతుంది.

**ఈ-పాస్‌పోర్ట్ వల్ల లాభాలు**

భద్రత మెరుగుపడుతుంది. నకిలీ, ఫోర్జరీ, వ్యక్తిగత సమాచారం చోరీ నుంచి ఇందులో ఉండే డిజిటల్ సంతకంతో కూడిన చిప్ రక్షణ కల్పిస్తుంది.
అంతర్జాతీయ ప్రయాణాల సామర్థ్యం పెరుగుతుంది.
ఇందులో ఉండే చిప్ సాయంతో ఇమ్మిగ్రేషన్ అధికారులు చాలా తక్కువ సమయంలో అథెంటికేషన్ చేయగలుగుతారు.
సరిహద్దుల్లో తనిఖీలు వేగవంతమవుతాయి.
చిప్‌లో స్టోర్ చేసిన సున్నితమైన డాటాను ఇందులోని పబ్లిక్ కీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (పీకేఐ)ఎన్‌క్రిప్ట్ చేస్తుంది. తద్వారా ఆ డాటాను ఎవరూ యాక్సెస్ చేయలేరు. అన్‌ఆథరైజ్డ్ వర్గాలు అందులోని సమాచారాన్ని మార్చలేవు.

**దరఖాస్తు ప్రక్రియ ఇలా..**

ఈ-పాస్‌పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకునే వారు ముందుగా అధికారిక పాస్‌పోర్ట్ సేవా ప్లాట్‌ఫామ్‌ను సందర్శించాలి.
కొత్త వినియోగదారులు అకౌంట్ క్రియేట్ చేసుకోవాలి. ఇప్పటికే అకౌంట్ ఉన్నవారు నేరుగా లాగిన్ కావొచ్చు.
ఆన్‌లైన్‌లో అప్లికేషన్ ఫారంను నింపి, సమీపంలోని పాస్‌పోర్ట్ సేవా కేంద్రం (పీఎస్‌కే) లేదా పోస్ట్ ఆఫీస్ పాస్‌పోర్ట్ సేవా కేంద్రంలో (పీఓపీఎస్‌కే) అపాయింట్‌మెంట్ తీసుకోవాలి.
ఇ-పాస్‌పోర్ట్ కోసం నిర్ణీత ఫీజును ఆన్‌లైన్‌లో చెల్లించాలి.
అనంతరం బయోమెట్రిక్, డాక్యుమెంట్ వెరిఫికేషన్ కోసం షెడ్యూల్ చేసిన తేదీన పీఎస్‌కే లేదా పీఓపీఎస్‌కేను సందర్శించి ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది.

# మస్క్ అద్భుతమైన వ్యక్తి..
# ఆ విషయంలోనే మా మధ్య విభేదాలు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మధ్య విభేదాలు నెలకొన్న విషయం తెలిసిందే. అయితే, మస్క్‌తో విభేదాలపై ట్రంప్ తాజాగా స్పందించారు. బిగ్ బ్యూటిఫుల్ బిల్లు విషయంలోనే ఇద్దరి మధ్య విభేదాలు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మస్క్‌పై అధ్యక్షుడు ప్రశంసలు కురిపించారు. ఫాక్స్ న్యూస్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. మస్క్‌పై ప్రశంసలు కురిపించారు. 'మస్క్ అద్భుతమైన వ్యక్తి. తెలివైనవారు. ప్రభుత్వానికి సంబంధించిన వివిధ విషయాల్లో ఆయన చాలా బాగా పనిచేశారు' అంటూ ప్రశంసించారు. ఎలక్ట్రిక్ వాహన పన్ను క్రెడిట్ రద్దు నిర్ణయంపై మస్క్ కలత చెందారని అధ్యక్షుడు తెలిపారు. అది అతడికి కఠిన నిర్ణయమే అయినప్పటికీ.. ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిక్ కారును కొనాలని తాను కోరుకోనని ట్రంప్ వ్యాఖ్యానించారు. కాగా, ఇటీవలే ట్రంప్ యంత్రాంగం తెచ్చిన 'బిగ్ బ్యూటీఫుల్ బిల్లు'ను మస్క్ వ్యతిరేకించడంతోనే ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తాయి. ఈ బిల్లు విషయంలో ట్రంప్‌పై మస్క్ నేరుగానే విమర్శలు గుప్పించారు. ట్రంప్‌ను అభిశంసించి, ఆ స్థానంలో ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌ను అధ్యక్షుడిగా చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా సెక్స్ కుంభకోణంలో నిందితుడైన జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో ట్రంప్‌నకు సంబంధాలున్నాయని, ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ట్రంప్ పేరుందని, అందుకే దానిని ఆయన బయటపెట్టడం లేదంటూ సంచలన ఆరోపణలు చేశారు. బిగ్ బ్యూటిఫుల్ బిల్ వ్యవహారంలో మస్క్ తీరుతో తాను విసిగిపోయానంటూ ట్రంప్ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. అంతేకాదు, 'మా బడ్జెట్‌లో నిధులను, బిలియన్ల కొద్దీ డాలర్లను ఆదా చేయాలంటే సులభమైన మార్గం ఎలాన్ మస్క్‌కు ఇచ్చిన ప్రభుత్వ సబ్సిడీలను, కాంట్రాక్టులను రద్దు చేయడమే' అంటూ ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. ట్రంప్ ప్రకటనతో టెస్లా షేర్లు 14.3 శాతం నష్టపోయి, 150 బిలియన్ డాలర్ల సంపద ఆవిరైంది. ఒకే రోజు ఇంత గరిష్ట స్థాయిలో నష్టపోవడం టెస్లా చరిత్రలో ఇదే ప్రథమం. ఇది జరిగిన కొద్ది సేపటికి ట్రంప్‌ను అధ్యక్ష పదవి నుంచి అభిశంసించాలంటూ మస్క్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.

మస్క్ పార్టీ 'ద అమెరికా పార్టీ'?

అమెరికా అధ్యక్షుడు ట్రంప్, టెస్లా అధినేత మస్క్ మధ్య తీవ్ర విభేదాలు చోటుచేసుకుని మిత్రులిద్దరూ శత్రువులుగా మారిన క్రమంలో మస్క్ కొత్త పార్టీకి శ్రీకారం చుడతారనే ప్రచారం జరుగుతున్నది. ఇదే విషయాన్ని మస్క్ 'ద అమెరికా పార్టీ' అనే పార్టీ ఏర్పాటు గురించి ఎక్స్‌లో సూచనప్రాయంగా వెల్లడించారు. దీనిపై ఆయన ఇప్పటికే సామాజిక మాధ్యమంలో అభిప్రాయ సేకరణ కూడా జరిపారు. దీంతో ఈ మిలియనీర్ కొత్త పార్టీ పెట్టడం ఖాయమన్న ప్రచారం జోరుగా సాగుతున్నది.

## వారు దేవుడి శత్రువులు.. ట్రంప్, నెతన్యాహుపై ఇరాన్‌లో ఫత్వా జారీ



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహుపై ఇరాన్‌లో ఫత్వా జారీ అయ్యింది. ట్రంప్, నెతన్యాహులను శత్రువులుగా పేర్కొంటూ ఇరాన్ మత పెద్ద అయతుల్లా మకరెం షిరాజీ ఈ మేరకు ఫత్వా జారీ చేశారు. వారిద్దరూ దేవుడి శత్రువులని పేర్కొన్నారు. ఈ మేరకు ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ, ఇతర సీనియర్ మతాధికారులపై బెదిరింపులను తీవ్రంగా ఖండించారు. ఇస్లామిక్ రిపబ్లిక్ నాయకత్వాన్ని బెదిరిస్తున్న ఈ ఇద్దరు నేతలను ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. 'ఇస్లామిక్ వ్యవస్థకు మూలస్తంభాలైన నాయకుల ప్రాణాలకు, ముఖ్యంగా సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ ప్రాణానికి ముప్పు తలపెట్టడం మతపరంగా నిషిద్ధం. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లింలు అలాంటి శత్రువులకు, వారి నేరాలకు వ్యతిరేకంగా దృఢంగా నిలబడాలి. వారి తప్పులకు పశ్చాత్తాప పడేలా చేయాలి' అని మతపరమైన తీర్పులో పేర్కొన్నారు.

## ఖర్గేజీ.. అంతా హైకమాండ్ చేతుల్లోనే ఉందా?..
# మీరు హైకమాండ్ కాదా?



**బెంగళూరు:** కాంగ్రెస్‌లో హైకమాండ్ తీసుకునే నిర్ణయాలకే కట్టుబడి ఉండాలనేది ఎప్పట్నుంచో వస్తుంది. రాష్ట్రాల్లో ఏదైనా కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన తరుణంలో అది హైకమాండ్ ఫైనల్ చేస్తుంది. ఈ విషయంలో రాష్ట్ర సీఎంలు కూడా హైకమాండ్ మాటకు ఎదురుచెప్పకూడదు. ఈ తరహా పరిణామాలను తరుచూ చూస్తూనే ఉన్నాం. మరి హైకమాండ్ అంటే ఎవరు?, ఏఐసీసీ అధ్యక్షుడే కాంగ్రెస్ హైకమాండ్ కదా.. మరి పార్టీ చీఫ్ అయిన మల్లిఖార్జున ఖర్గే నోట నుంచే హైకమాండ్ చూసుకుంటుంది అనే మాట వస్తే ఏమనాలి? ఇప్పుడు అదే జరిగింది. ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లిఖార్జున ఖర్గే.. 'హైకమాండ్ చేతుల్లో ఉంది' అంటూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతున్నాయి. కర్ణాటక రాజకీయాల్లో ఏమైనా మార్పులు ఉండబోతున్నాయాగ సీఎంను మార్చబోతున్నారా? అని మీడియా అడిగిన ప్రశ్నకు ఖర్గే ఒక్క ముక్కలో తెగ్గొట్టి చెప్పేశారు. అది హైకమాండ్ చేతుల్లో ఉంది అంటూ దాటవేత ధోరణి అవలంభించారు. ఇది బీజేపీకి మంచి టానిక్‌లా దొరికింది. అటు కాంగ్రెస్‌ను, ఇటు ఖర్గేపై విమర్శలు చేయడానికి అవకాశం దొరికినట్లయ్యింది. ఖర్గే చేసిన వ్యాఖ్యలపై కర్ణాటక బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య సెటైర్లతో విరుచుపడ్డారు. ' ఇక్కడ హైకమాండ్ అంటే ఎవరు? మీరు కాదా?, కాంగ్రెస్ చీఫ్‌గా ఉన్న మీరు హైకమాండ్ కాదా?, మరి ఇంకా హైకమాండ్ ఎవరు? అని తేజస్వి సూర్య పంచ్‌లు వేశారు. కాంగ్రెస్ హైకమాండ్ కనపడదు.. అది మనకు కనిపించదు.. వినిపించని దెయ్యంలా ఉంటుందేమో. మనం మాత్రం కాంగ్రెస్ హైకమాండ్ ఉందని ఫీలవుతూ ఉండాలి' అని సెటైరికల్ పంచ్‌లు విసిరారు.

## చైనీస్ కంపెనీతో ఒప్పందం.. హెచ్‌పీవీ9 వ్యాక్సిన్ ఉత్పత్తి చేయనున్న బయోలాజికల్ ఈ సంస్థ



**హైదరాబాద్:** ప్రముఖ చైనీస్ ఫార్మా కంపెనీ రెక్‌బయో టెక్నాలజీ కంపెనీతో బయోలాజికల్ ఈ సంస్థ ఒప్పందం కుదుర్చుకున్నది. దీనిలో భాగంగా హెచ్‌పీవీ9 వ్యాక్సిన్‌ను ఉత్పత్తి చేయనున్నారు. రెక్‌బయో కంపెనీ .. బీఈ సంస్థకు టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ చేయనున్నది. హైదరాబాద్‌కు చెందిన బీఈ కంపెనీకి.. డ్రగ్ సబ్‌స్టన్స్, టెక్నాలజీని రెక్‌బయో కంపెనీ అందించనున్నది. ఈ ఒప్పందం ప్రకారం.. భారత్‌లో హెచ్‌పీవీ9 టీకాను వాణిజ్య పరంగా అమ్మేందుకు పూర్తి స్థాయి హక్కులు రానున్నాయి. హెచ్‌పీవీ9 టీకాను.. రికాంబినాంట్ వ్యాక్సిన్‌గా డిజైన్ చేశారు. సుమారు తొమ్మిద రకాల హ్యూమన్ పాపిల్లోమావైరస్ నుంచి ఈ వ్యాక్సిన్ రక్షణ కల్పిస్తుంది. గర్భాశయ, యోని ప్రాంత, మూత్రాశయ, జననేంద్రియ మొటిమలు, నోటి క్యాన్సర్లకు కారణమైన వ్యాధల నివారణకు ఈ వ్యాక్సిన్ పనిచేయనున్నది. హెచ్‌పీవీ గ్రూపులో సుమారు 200 వైరస్‌లు ఉన్నాయి. కొన్నింటిని హై రిస్క్ వైరస్‌లుగా గుర్తించారు. చాలా వరకు హెచ్‌పీవీ ఇన్‌ఫెక్షన్లు.. ఇమ్యూన్ సిస్టమ్ ద్వారా నయం అవుతాయి. హై రిస్క్ హెచ్‌పీవీ ల్ల సర్వైకల్ క్యాన్సర్ సోకే ప్రమాదం ఉన్నది. మూత్రాశయ, గర్భాశయ, నోటి క్యాన్సర్లు ఎక్కువగా వస్తుంటాయి. 2019లో హెచ్‌పీవీ వల్ల మహిళల్లో సుమారు 6.20 లక్షల క్యాన్సర్ కేసులు నమోదు అయ్యాయి. ఇక పురుషుల్లో ఆ సంఖ్య 70 వేలుగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా గర్భాశయ క్యాన్సర్ వల్ల మహిళల్లో నాలుగోవంత మరణాలు సంభవిస్తున్నాయి. హెచ్‌పీవీ వ్యాక్సిన్‌తో.. సుమారు 90 శాతం సర్వైకల్ క్యాన్సర్ లేదా.. మూత్రాశయ, జననేంద్రియ వ్యాధులు సోకవు. రెక్‌బయో కంపెనీకి చెందిన ఆర్ఈసీ603 ప్రస్తుతం 9 నుంచి 45 ఏళ్ల మధ్య వారికి ఇస్తున్నారు. చైనాలో ప్రస్తుతం మూడవ దశ క్లినకల్ ట్రయల్స్ జరుగుతున్నాయి. టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ పూర్తి అవ్వగానే, భారీ స్థాయిలో హెచ్‌పీవీ9 వ్యాక్సిన్‌ను బయోలాజికల్ ఈ సంస్థ ఉత్పత్తి చేయనున్నది.


బయోలాజికల్ ఈ సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవడం సంతోషంగా ఉన్నట్లు రెక్‌బయో కంపెనీ చైర్మెన్ డాక్టర్ లియూ యోంగ్ తెలిపారు. ఈ సహకారంతో అంతర్జాతీయ మార్కెట్లో తమ సంస్థ విస్తరించనున్నట్లు చెప్పారు. హెచ్‌పీవీ9 వ్యాక్సిన్‌ను ఇండియాతో పాటు ఇతర దేశాల్లోనూ అందుబాటులో తెచ్చేందుకు రెక్‌బయో కంపెనీతో భాగస్వామ్యాన్ని ఏర్పర్చుకున్నట్లు బయోలాజికల్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మహిమ దాట్ల తెలిపారు. కీలకమైన వ్యాక్సిన్లను అందుబాటులో తీసుకురావాలన్న ఉద్దేశంతో ఈ బంధాన్ని బలోపేతం చేస్తున్నట్లు మహిమ వెల్లడించారు.

## పాశమైలారం ఘటన బాధాకరం



**ఢిల్లీ:** సంగారెడ్డి ఫ్యాక్టరీ ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చాలా మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. మృతుల బంధువులకు పీఎంఎన్ఆర్ఎఫ్ నుండి రూ. 2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50,000 ఎక్స్ గ్రేషియా అందిస్తాం" అని ప్రధాని మోదీ తెలిపారు. పటాన్‌చెరు పారిశ్రామికవాడ పాశమైలారంలో సోమవారం ఉదయం ఘోర ప్రమాదం సంభవించింది. సిగాచి కెమికల్స్ పరిశ్రమలో రియాక్టర్ పేలింది. పేలుడు ధాటికి కంపెనీకి సంబంధించిన అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్, మ్యాన్‌ఫ్యాక్చరింగ్ యూనిట్ సహా చాలా భాగం దెబ్బతింది. ఆ సమయంలో అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ పరిసరాల్లోనే భారీ సంఖ్యలో కార్మికులు ఉన్నట్లు సమాచారం.

## 'బీజేపీ కొత్త అధ్యక్షుడి నియామకం ఫిక్సింగ్‌లో భాగమే'



**ఢిల్లీ :** తెలంగాణ బీజేపీ కొత్త అధ్యక్షుడి నియామకం బీజేపీ-బీఆర్ఎస్‌ల మ్యాచ్ ఫిక్సింగ్‌లో భాగమేనన్నారు కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి. బీజేపీ-బీఆర్ఎస్‌లు మ్యాచ్ ఫిక్సింగ్‌లో ఉన్నాయనే విషయం దీని ద్వారా నిరూపితమైందంటూ సెటైర్లు వేశారు. ఈరోజు(సోమవారం, జూన్ 30) ఢిల్లీ నుంచి మాట్లాడిన చామల.. కేసీఆర్ గెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారని, అటువంటప్పుడు దోచుకోవడానికి ఏముంటుందని ప్రశ్నించారు కిరణ్‌కుమార్‌రెడ్డి 'మీరు(కేంద్రం) ఏమైనా నిధులు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ఉపయోగిస్తుంది. బీజేపీ 8 ఎంపీ సీట్లు గెలుపుకోసం బీఆర్ఎస్ చేసింది అందరికీ తెలుసు. రానున్న రోజుల్లో కూడా ఆ రెండు పార్టీలు అదే రూట్ మ్యాచ్‌తో ముందుకు వెళ్లనున్నాయి. హైదరాబాద్‌లో మెట్రోకు పునాదులు వేసింది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం. కిషన్‌రెడ్డి.. తెలంగాణ, హైదరాబాద్ సమస్యల విషయంలో నోరు విప్పరు. హైదరాబాద్ నగర ప్రజకు కిషన్‌రెడ్డి చేసిందేమిటి?, ఈ ఏడాది కేంద్రం నయా పైసా ఇవ్వలేదు. విభజన హామీలు నెరవేర్చలేదు. హైదరాబాద్ మెట్రో కోసం ఐదారుసార్లు సీఎం రేవంత్ ఢిల్లీకి వచ్చారు. మనం కట్టిన ట్యాక్సుల్లో మన వాటా వెనక్కి రావడం లేదు. సీఎం రేవంత్ తన ప్రయత్నం తాను చేస్తున్నారు.. కిషన్‌రెడ్డి కూడా రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచెయ్యాలి' అని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సూచించారు.

## లలిత్‌మోదీకి సుప్రీంలో చుక్కెదురు



**దిల్లీ:** ప్రపంచంలోనే అత్యంత సంపన్న క్రికెట్ లీగ్ అయిన ఐపీఎల్ వ్యవస్థాపకుడు, మాజీ ఛైర్మన్ లలిత్ మోదీకి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం నిబంధనలను ఉల్లంఘించిన కేసులో లలిత్ మోదీకి ఈడీ రూ.10.65 కోట్ల జరిమానా విధించడాన్ని సవాలు చేస్తూ.. ఆ మొత్తాన్ని బీసీసీఐ చెల్లించేలా ఆదేశించాలని ఆయన వేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. అయితే, చట్టం ప్రకారం తనను తాను రక్షించుకునే హక్కు లలిత్ మోదీకి ఉందని జస్టిస్ పీఎస్ నరసింహ.. ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఫెమాను ఉల్లంఘించినందుకు ఈడీ తనపై విధించిన రూ.10.65 కోట్ల జరిమానాను చెల్లించేలా బీసీసీఐని ఆదేశించాలని కోరుతూ లలిత్ మోదీ గతేడాది డిసెంబర్‌లో బాంబే హైకోర్టును ఆశ్రయించారు. ఆ సమయంలో తాను ఇండియన్ ప్రీమియర్ లీగ్ పాలకమండలికి ఛైర్మన్‌గా ఉన్నానని.. బీసీసీఐ నిబంధనల ప్రకారం ఆఫీస్ బేరర్లు అధికారిక విధుల్లో ఉన్నప్పుడు సమస్య వస్తే ఆ సంస్థే వారికి నష్టపరిహారం చెల్లించాల్సి ఉందని పిటిషన్‌లో పేర్కొన్నారు. కాగా ఆయన వేసిన పిటిషన్‌లో అర్థం లేదని పేర్కొంటూ బాంబే హైకోర్టు దానిని కొట్టివేసింది. జరిమానాగా రూ.లక్ష చెల్లించాలని లలిత్ మోదీని ఆదేశించింది. దీంతో ఆయన సుప్రీంను ఆశ్రయించారు. ఐపీఎల్‌కు బాస్‌గా ఉన్న సమయంలో కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేశాడని లలిత్ మోదీ ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. దీంతో 2010లో లండన్‌కు పారిపోయిన అతడు.. అప్పటినుంచి అక్కడే ఉంటున్నాడు. ఆయనను తిరిగి స్వదేశానికి రప్పించేందుకు భారత్ ప్రయత్నాలు చేస్తోంది.

# ఆ గ్యాప్ కొనసాగుతూనే వచ్చింది. పార్టీకి ఇలా దూరం చేసింది!



రాజాసింగ్.. నిన్న మొన్నటి వరకూ బీజేపీలో ఓ సంచలనం. తెలంగాణలో బీజేపీ ఎదుగుదల కోసం కృషి చేసిన నాయకుల జాబితాలో రాజాసింగ్ కచ్చితంగా ఉంటారు. అయితే పార్టీకి ఉన్నపళంగా రాజీనామా చేశారు రాజాసింగ్. తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి ఆశించి నామినేషన్ వేయడానికి బీజేపీ కార్యాలయానికి వచ్చిన రాజాసింగ్.. ఆపై కొద్ది సేపటికే పార్టీకి గుడ్ బై అంటూ ప్రకటించారు.

'మీకో దండం.. మీ పార్టీకో దండం' అని రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ' రాంచందర్‌రావుకు పార్టీ పగ్గాలు అప్పగించడంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నా. బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ వేయాలనుకున్నా. కానీ, నా మద్దతుదారుల్ని బెదిరించారు. నామినేషన్ వేయడానికి వస్తే.. వేయనివ్వలేదు. వాళ్లు అనుకున్న వాళ్లకే పదవి ఇచ్చారు. అందుకే బీజేపీకి రాజీనామా చేస్తున్నా' అని రాజాసింగ్ ప్రకటించారు. అసలు బీజేపీ అధిష్టానంతో రాజాసింగ్‌కు గ్యాప్ ఎలా ఏర్పడింది.. ఎక్కడ ఏర్పడింది అనే అంశాల్లో కొన్నింటిని పరిశీలిస్తే..

**ఆనాటి గ్యాప్.. కొనసాగుతూనే వచ్చింది..!**

రాజాసింగ్ అంటే బీజేపీ అధిష్టానానికి నమ్మకం. అది ఒకప్పుడు మాట. అది క్రమేపీ దూరం అయ్యింది. మూడేళ్ల క్రితం బీజేపీ అధికార ప్రతినిధి నుపూర్ శర్మ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై ప్రత్యక్షంగా మద్దతు ప్రకటించారు రాజాసింగ్. 2022లో నుపూర్ శర్మ ఇస్లాం మత ప్రవక్తపై చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా తీవ్ర దుమారానికి దారితీశాయి. ఆ వ్యాఖ్యలపై ఆమెను బీజేపీ సస్పెండ్ చేసిన తర్వాత, రాజాసింగ్ ఆమెను సమర్థిస్తూ వీడియో విడుదల చేశారు. ఇది బీజేపీ అధిష్టానం వైఖరిని తప్పుబట్టినట్లయ్యింది. అధిష్టానాన్ని చాలెంజ్ చేసినట్లు ఉండటంతో రాజాసింగ్‌ను వివరణ ఇవ్వాలని కోరింది అధిష్టానం. ఈ క్రమంలోనే రాజాసింగ్ సస్పెన్షన్‌కు గురయ్యారు. 2022 ఆగస్టు 23వ తేదీన రాజాసింగ్‌ను బీజేపీ సస్పెండ్ చేసింది. ఆ తర్వాత 2024 అక్టోబర్ 22వ తేదీన రాజాసింగ్‌పై సస్పెన్షన్ ఎత్తివేయడంతో తిరిగి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం దొరికింది రాజాసింగ్‌కు. అయితే అప్పట్నుంచి అధిష్టానంతో గ్యాప్ మాత్రం కొనసాగుతూనే వచ్చింది. 2024 ఎంపీ ఎన్నికల్లో బీజేపీ నుంచి హైదరాబాద్ ఎంపీగా ఎమ్మెల్యే రాజాసింగ్‌ను పోటీ చేయిస్తే అనూహ్య ఫలితాలు సాధించవచ్చనే చర్చ పార్టీ వర్గాల్లో జోరుగా నడిచింది. అధిష్టానం రాజాసింగ్‌ను హైదరాబాద్ నుంచి పోటీ చేయించాలని చూసింది. ఇక్కడ రాజాసింగ్ మాత్రం ఎంపీగా విముఖత వ్యక్తం చేసిన కారణంగానే ఆయన మళ్లీ ఎమ్మెల్యేగా పోటీ చేశారనేది మరో చర్చ. సస్పెన్షన్ గురైన సందర్భంతో పాటు తరచూ వివాదాలు కూడా రాజాసింగ్-అధిష్టానం మధ్య గ్యాప్‌కు కారణమైంది. ఇటీవల కాలంలో పార్టీ లైన్‌కు భిన్నంగా రాజాసింగ్ వ్యవహరించడంతో ఆయన్ను అధిష్టానం పెద్దగా పట్టించుకోలేదు. ప్రధానంగా తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని టార్గెట్ చేస్తూ చేసిన వ్యాఖ్యలతో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలకు సైతం రాజాసింగ్ మద్దతు పలికారు.

బీఆర్ఎస్-బీజేపీ మధ్య రహస్య ఒప్పందాలు ఉన్నాయన్న కవిత వ్యాఖ్యలను రాజాసింగ్ సమర్థించారు. ఇవన్నీ కూడా అధిష్టానానికి కోపం తెప్పించాయి. రాజాసింగ్ రాజీనామా చేసే క్రమంలో అధిష్టానం పెద్దలు ఎవరూ కూడా ఆయన్ను బుజ్జగించే పని చేయకపోవడమే ఇందుకు ఉదాహరణ. ప్రధానంగా చూసుకుంటే 2022 నుంచే అధిష్టానంతో రాజాసింగ్‌కు సఖ్యత చెడిపోతూ వచ్చిందని, అదే ఇంతవరకూ తెచ్చిందనేది విశ్లేషకుల అభిప్రాయం.

**ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాపై బీజేపీ సీరియస్**

**హైదరాబాద్:** బీజేపీకి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాపై ఆ పార్టీ స్పందించింది. మా పార్టీకి వ్యక్తుల కంటే పార్టీ ముఖ్యం అంటూ ఓ ప్రకటన విడుదల చేసింది. రాజాసింగ్ ఆరోపణల్లో నిజం లేదని.. రాజాసింగ్ క్రమశిక్షణా రాహిత్యం పరాకాష్టకు చేరిందంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. "రాజాసింగ్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలనుకుంటే స్పీకర్‌కు లేఖ ఇవ్వాలి. పార్టీ అధ్యక్షులకు ఇచ్చిన రాజీనామా లేఖను జాతీయ అధ్యక్షుడికి పంపిస్తున్నాం" అని బీజేపీ పేర్కొంది. కాగా, రాజాసింగ్ తీసుకున్న సంచలన నిర్ణయం.. తెలంగాణ బీజేపీలో కల్లోలం రేపుతోంది. బీజేపీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. రాంచందర్‌రావుకు పార్టీ పగ్గాలు అప్పగించడంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నా.. బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ వేయాలనుకున్నా.. కానీ, నా మద్దతుదారుల్ని బెదిరించారు. నామినేషన్ వేయడానికి వస్తే.. వేయనివ్వలేదు. వాళ్లు అనుకున్న వాళ్లకే పదవి ఇచ్చారు. అందుకే బీజేపీకి రాజీనామా చేస్తున్నానని పేర్కొన్నారు.

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలని ఎంతో పోరాడాం. కానీ, పార్టీ అధికారంలోకి రాకూడదనే ఎక్కువ మంది కోరుకుంటున్నారు. బీజేపీ కోసం సర్వం ధారపోశాను. నేను, నా కుటుంబం టెర్రరిస్టుల టార్గెట్‌లో ఉన్నాం. పార్టీ కోసం ఇంత పని చేసినా ఏం లాభం?. అందుకే పార్టీకి లవ్ లెటర్ ఇచ్చి వెళ్తున్నా. మీకో దండం.. మీ పార్టీకో దండం. లక్షల మంది కార్యకర్తల బాధను ప్రతిబింబించే రాజీనామా ఇది(అంటూ లేఖను చూపించారాయన). బీజేపీకి రాజీనామా చేసినా.. హిందుత్వం కోసం పోరాడుతూనే ఉంటాను అని రాజాసింగ్ ప్రకటించారు.

# పాశమైలారంలో పేలిన రియాక్టర్



**సంగారెడ్డి :** పటాన్‌చెరు అర్బన్: పాశమైలారం పారిశ్రామికవాడలో జరిగిన పేలుడులో ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. పేలుడు ధాటికి వంద మీటర్ల దూరం ఎగిరిపడ్డ కార్మికుల్లో ఐదుగురు అక్కడికక్కడే మరణించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో ముగ్గురు కార్మికులు చనిపోయారని అధికార వర్గాలు తెలిపాయి. సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో భారీ పేలుడు సంభవించింది. సిగాచీ రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ప్రమాదంలో 26 మంది కార్మికులకు గాయాలయ్యాయి. వీరిలో తీవ్రంగా గాయపడిన 12 మంది మృతిచెందారు. ఘటనాస్థలంలో ఐదుగురు.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 7 గురు చనిపోయారు.

పేలుడు ధాటికి కార్మికులు సుమారు 100 మీటర్ల దూరం ఎగిరిపడ్డారు. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వచ్చాయి. పరిశ్రమ లోపల మరికొందరు చిక్కుకున్నట్లు సమాచారం. కార్మికుల్లో పలువురు ఫోన్లు పనిచేయకపోవడంతో వారి కుటుంబసభ్యుల్లో ఆందోళన నెలకొంది.

ఈ ప్రమాదంలో గాయపడిన వారిని చందానగర్, మదీనాగూడలోని ప్రైవేటు ఆస్పత్రులకు తరలించారు. చికిత్స పొందుతున్న వారిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. 11 ఫైరింజన్లతో అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు యత్నిస్తున్నారు. ఘటనాస్థలాన్ని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పరిశీలించారు. సహాయక చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. పరిశ్రమ నుంచి ఘాటైన వాసనలు వెలువడుతున్నాయి. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

**ఘటనాస్థలాన్ని పరిశీలించిన దామోదర రాజనర్సింహ**

సంఘటనా స్థలాన్ని మంత్రులు దామోదర రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి పరిశీలించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సాయాన్ని అందించాలని జిల్లా కలెక్టర్‌ను మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టాలన్నారు. మరోవైపు మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు సంఘటనా స్థలిని పరిశీలించారు. కార్మికులను అడిగి ప్రమాద వివరాలు సేకరించారు. మదీనాగూడలోని ప్రణామ్ ఆస్పత్రిలో 18 మంది చికిత్స పొందుతున్నారని ఆస్పత్రి ఎండీ మనీష్‌గౌర్ తెలిపారు. వీరిలో ఇద్దరు మృతిచెందగా.. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందన్నారు. మిగిలినవారి పరిస్థితి నిలకడగా ఉందని చెప్పారు.

**క్షతగాత్రుల వివరాలు..**

నగ్నజిత్ బారి (20) (ఒడిశా) రామ్ సింగ్ (50) (ఒడిశా) రాంరాజ్ (25) (బిహార్) రాజశేఖర్ రెడ్డి (40) (ఆంధ్రప్రదేశ్) సంజయ్ ముఖయా (25) (బిహార్) ధన్‌బీర్ కుమార్ దాస్ (28) (బిహార్) నీలాంబర్ (19) (ఒడిశా) సంజయ్ కుమార్ యాదవ్ (28) (ఒడిశా) గణేశ్ కుమార్ (26) (బిహార్) దేవ్‌చంద్ (30) (బిహార్) యశ్వంత్ (30) (విజయవాడ) అభిషేక్ కుమార్ (బిహార్) నాగర్‌జిత్ తివారీ (ఒడిశా)

**పాశమైలారంలో పరిశ్రమ వద్ద ఉద్రిక్తత..**

పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో పేలుడు సంభవించి 12 మంది మృతిచెందిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ పరిశ్రమ వద్ద ఉద్రిక్తత నెలకొంది. పరిశ్రమలోకి చొచ్చుకెళ్లేందుకు కార్మికుల కుటుంబాలు యత్నించాయి. తమ వారి ఆచూకీ తెలపాలంటూ బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. వారిని పరిశ్రమలోకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు.

ఈ క్రమంలో పోలీసులు, కుటుంబసభ్యుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. కాగా, ఘటనా స్థలి వద్ద కుటుంబాల రోదనలు మిన్నంటాయి. మరోవైపు మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. పలువురు కార్మికులు ఇంకా పరిశ్రమలోనే చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో పరిశ్రమలో 108 మంది కార్మికులు ఉన్నట్లు సమాచారం. అయితే గాయపడి.. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. వారికి ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు.

పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచి పరిశ్రమలో సోమవారం భారీ పేలుడు సంభవించి మంటలు ఎగసిపడ్డాయి. భారీ పేలుడు సంభవించడంతో ఆ ధాటికి కార్మికులు సుమారు 100 మీటర్ల దూరంలో ఎగిరిపడ్డారు. దీంతో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. మరికొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. కాగా, ఈ ఘటనతో విషాద ఛాయలు అలుముకున్నాయి.

పేలుడు ధాటికి మూడంతస్తుల భవనం కూలిపోయింది. మరో భవనం బీటలు వారింది. ఇంకోవైపు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై ప్రధాని మోదీతోపాటు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి తదితరులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని ఉన్నతాధిరులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మరోవైపు.. ఈ పరిశ్రమ వద్ద భారీగా పోలీసులు మోహరించారు.

## బీజేపీ హైకమాండ్ కీలక నిర్ణయం.. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు!

-మొదటిపేజీ తరువాయి

నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. అదేరోజు సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు పరిశీలన, ఉపసంహరణకు అవకాశం కల్పించారు. జూలై 1వ తేదీన అధ్యక్ష ఎన్నిక, ప్రకటన ఉంటుంది. అధ్యక్ష ఎన్నిక ప్రక్రియలో 119 మంది రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, 38 జిల్లా శాఖల అధ్యక్షులు, 17 మంది జాతీయ కౌన్సిల్ సభ్యులు పాల్గొంటారు. రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు సంబంధించిన అంశంపై పార్టీ నాయకత్వం ఇప్పటికే సన్నాహక సమావేశం నిర్వహించింది. రంగారెడ్డి జిల్లా మన్నెగూడ సమీపంలోని ఓ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్ అభయ్‌పాటిల్, సంస్థాగత ఇన్‌చార్జ్ చంద్రశేఖర్ తివారి తదితరులు పార్టీ రాష్ట్ర నాయకత్వానికి దిశానిర్దేశం చేశారు.

## శాంతి భద్రతలు, దేశ రక్షణ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు

-మొదటిపేజీ తరువాయి

ఫాసిస్ట్ మోడీ పాలనకు వ్యతిరేకంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే తెలంగాణకు వస్తున్నారని తెలిపారు. జూలై 4నఎల్బీస్టేడియంలో జరిగే గ్రామస్థాయి అధ్యక్షుల సభలో ఖర్గే పాల్గొంటారని తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షులు నుంచి మండల, జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అనుబంధ సంఘాలు రాష్ట్ర స్థాయి నేతల వరకు 25 వేల మంది ఈ సభలో పాల్గొంటారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా.. ఎల్బీ స్టేడియంలో జులై 4న ఏర్పాటు చేయనున్న సభ ఏర్పాట్లను ఈరోజు (సోమవారం) కాంగ్రెస్ నేతలు పరిశీలించారు. జూలై 4న ఎల్బీస్టేడియంలో నిర్వహించనున్న గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళనం సభకు ఏఐసీసీ చీఫ్ ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా సభ ఏర్పాట్లను పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిట శ్రీహరి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పరిశీలించారు.

## 'మీకో దండం.. మీ పార్టీకో దండం'

**హైదరాబాద్ :** తెలంగాణ బీజేపీలో రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల కల్లోలం రేపింది. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. బీజేపీకి రాజీనామా చేస్తున్నట్లు సోమవారం ప్రకటించారు. చాలాకాలం తర్వాత బీజేపీ కార్యాలయానికి వచ్చిన ఆయన.. కాసేపటికే ఈ ప్రకటన చేయడం గమనార్హం. రాంచందర్‌రావుకు పార్టీ పగ్గాలు అప్పగించడంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నా. బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ వేయాలనుకున్నా. కానీ, నా మద్దతుదారుల్ని బెదిరించారు. నామినేషన్ వేయడానికి వస్తే.. వేయనివ్వలేదు. వాళ్లు అనుకున్న వాళ్లకే పదవి ఇచ్చారు. అందుకే బీజేపీకి రాజీనామా చేస్తున్నా. రాష్ట్ర అధ్యక్షుడికి రాజీనామా లేఖ ఇవ్వడానికే వచ్చా. నాకు మద్దతుగా ముగ్గురు కౌన్సిల్ సభ్యులు కూడా రాజీనామా చేశారు. రాజాసింగ్ మా పార్టీ సింబల్ మీద గెలిచాడు ఇప్పుడు బీజేపీ ఎమ్మెల్యే కాదని, సస్పెండ్ చేయాలని కిషన్‌రెడ్డే స్పీకర్‌ను కోరాలి. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలని ఎంతో పోరాడాం. కానీ, పార్టీ అధికారంలోకి రాకూడదనే ఎక్కువ మంది కోరుకుంటున్నారు. బీజేపీ కోసం సర్వం ధారపోశాను. నేను, నా కుటుంబం టెర్రరిస్టుల టార్గెట్‌లో ఉన్నాం. పార్టీ కోసం ఇంత పని చేసినా ఏం లాభం?. అందుకే పార్టీకి లవ్ లెటర్ ఇచ్చి వెళ్తున్నా. మీకో దండం.. మీ పార్టీకో దండం. లక్షల మంది కార్యకర్తల బాధను ప్రతిబింబించే రాజీనామా ఇది(అంటూ లేఖను చూపించారాయన). బీజేపీకి రాజీనామా చేసినా.. హిందుత్వం కోసం పోరాడుతూనే ఉంటాను అని రాజాసింగ్ ప్రకటించారు.

## క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి

సంగారెడ్డి జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచీ రసాయన పరిశ్రమలో సోమవారం ఘోర ప్రమాదం జరిగింది. పరిశ్రమలోని రియాక్టర్ ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలిపోవడంతో ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే... పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. పేలుడు తీవ్రత ఎంత భారీగా ఉందంటే, ప్రమాద సమయంలో పనిచేస్తున్న కార్మికులు సుమారు 100 మీటర్ల దూరం వరకు ఎగిరిపడ్డారు. ఈ పెను విస్ఫోటనానికి ఉత్పత్తి విభాగం ఉన్న భవనం పూర్తిగా కుప్పకూలింది. సమీపంలోని మరో భవనానికి కూడా బీటలు వారాయి. ప్రమాదం జరిగిన వెంటనే ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలుముకుని భయానక వాతావరణం నెలకొంది. ఈ దుర్ఘటనలో మొత్తం ఎనిమిది మంది కార్మికులు మృతి చెందినట్లు అధికారులు ధ్రువీకరించారు. వీరిలో ఐదుగురు ప్రమాదం జరిగిన వెంటనే ఘటనాస్థలంలోనే ప్రాణాలు కోల్పోగా, తీవ్రంగా గాయపడిన మరో ముగ్గురు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. మరికొందరు కార్మికులు గాయపడినట్లు సమాచారం.

**సీఎం రేవంత్ రెడ్డి స్పందన**

పాశమైలారం పేలుడు ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే ఆయన ఉన్నతాధికారులతో మాట్లాడారు. శిథిలాల కింద చిక్కుకున్న కార్మికులను కాపాడేందుకు అవసరమైన అన్ని సహాయక చర్యలను తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. గాయపడిన వారికి సాధ్యమైనంత మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. సీఎం ఆదేశాల మేరకు అధికారులు సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

## ఒకే రూట్‌లో వెళ్లేవారుంటే.. వారికి ప్రత్యేక బస్సులు: మంత్రి పొన్నం ప్రభాకర్




**హైదరాబాద్:** నగరంలో కొత్తకాలనీలు పెరుగుతున్నాయని, అందుకు అనుగుణంగా కొత్త రూట్లలో ప్రయాణికుల సౌకర్యాలు పెంచేలా ఆర్టీసీ బస్సులు నడిపిస్తున్నామని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఒకే రూట్‌లో వెళ్లే వారుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని, వారికి ప్రత్యేక బస్సులు వేస్తామని హామీ ఇచ్చారు. ముషీరాబాద్‌లో పదవీవిరమణ పొందుతున్న 14 మంది ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. వారి సేవల్ని కొనియాడారు. అంతకుముందు అధునాతన టెక్నాలజీ ద్వారా ఆర్టీసీ అమలు చేస్తోన్న డిజిటల్ పేమెంట్స్ అమలును మంత్రి పొన్నం పరిశీలించారు. రవాణా శాఖ చెక్‌పోస్టుల మూసివేత అంశం కేంద్రం ప్రతిపాదనలో ఉందని, దానిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ఈవీ పాలసీ తీసుకొచ్చిందని, రిజిస్ట్రేషన్ ప్రాసెస్‌లో మార్పులు తీసుకొస్తున్నామని తెలిపారు. ఆటోమెటిక్ డ్రైవింగ్ టెస్టులు సాంకేతికంగా అమలు చేసేలా మార్పులు చేస్తున్నామని చెప్పారు. ఆర్టీసీలో అనేక సంస్కరణలు, ఆర్టీసీ ఉద్యోగులకు సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ పాత బకాయిలు చెల్లిస్తూ, నూతన నియామకాలు చేపట్టామని, కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నామని వివరించారు. ఆర్టీసీలో ఇప్పటి వరకు 191 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని, వారి ప్రయాణం విలువ రూ.6,300 కోట్లు ఉంటుందని మంత్రి తెలిపారు.

# సంపాదకీయం

## రాజకీయాలలో చెరగని ముద్ర వేసిన పిడతల

ఆయన ఒక అరుదైన నాయకుడు. ఏకగ్రీవంగా శాసన మండలికి ఎన్నికైన వ్యక్తి. శాసన సభ, శాసన మండలి రెండింటికీ అధ్యక్షునిగా ఎన్నికైన అరుదైన, అపూర్వ రికార్డును సొంతం చేసుకుని సమర్ధ వంతంగా ఉభయ సభలను నడిపి, సామర్థ్యాన్ని చాటి చెప్పిన ఘనుడు. పలు మార్లు జైలు శిక్ష అనుభవించిన ఉద్యమ కారుడు. ప్రావెన్షియల్ పార్లమెంటేరియన్. ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ తొలి అధ్యక్షుడు. బహుభాషా కోవిదుడు. పాత్రికేయుడు. ఆయనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలలో తనదైన ముద్ర వేసిన పిడతల రంగారెడ్డి. పిడతల రంగారెడ్డి (నవంబర్ 10, 1917 – జూలై 1, 1991), ఆంధ్రప్రదేశ్ కు చెందిన రాజకీయ నాయకుడు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకరు, శాసనమండలి అధ్యక్షుడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండు సభలకు (శాసనసభ, శాసనమండలి) అధ్యక్షుడిగా పనిచేసిన ఏకైక వ్యక్తి. గిద్దలూరు శాసనసభ నియోజక వర్గం నుండి నాలుగుసార్లు శాసన సభకు ఎన్నికయ్యారు. గిద్దలూరు శాసనసభ నియోజవర్గం ఏర్పడక ముందు 1952లో తొలిసారిగా కంభం శాసనసభ నియోజవర్గం నుండి గెలిచి శాసనసభ సభ్యుడయ్యారు. పిడతల రంగారెడ్డి... ప్రకాశం జిల్లా, రాచర్ల మండలం అనుమలవీడు గ్రామానికి చెందిన పిడతల వెంగళరెడ్డి, పిచ్చమ్మలకు 1917, నవంబర్ 10న రంగారెడ్డి జన్మించారు. 1937లో కొత్తపట్నంలో కాంగ్రెసు పార్టీ సోషలిష్టు విభాగం నేతృత్వంలో జరిగిన రాజకీయ పాఠశాలలో శిక్షణ పొందారు. 1939లో గిద్దలూరులో వ్యక్తిగత సత్యాగ్రహంలో పాల్గొని ఐదు వందల రూపాయల జరిమానా చెల్లించడంతో పాటు ఆరు నెలల జైలు శిక్ష అనుభవించారు. 1940 కర్నూలు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, సత్యాగ్రహంలో పాల్గొని జరిమానా చెల్లించటంతో పాటు జైలు శిక్షను కూడా అనుభవించారు. 1941లో కర్నూలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని, 500 రూపాయలు జరిమానా తో బాటు 3సంవత్సరముల జైలు శిక్ష అనుభవించారు. 1950వ సంవత్సరములో మద్రాసు శాసనసభ నుండి ప్రావెన్షియల్ పార్లమెంట్‌కు ఎన్నికైనారు. విశాలాంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత పిడతల రంగారెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తొలి అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. 1952–1959 వరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా వ్యవహరించారు. పిడతల 1952వ సంవత్సరములో ఉమ్మడి మద్రాసు శాసనసభకు నేటి ప్రకాశం జిల్లా కంభం నియోజకవర్గం నుండి ఎన్నికైనారు. 1955వ సంవత్సరములో గిద్దలూరు నియోజకవర్గం మండి ఆంధ్ర శాసనసభకు శాసనసభ్యుడిగా ఎన్నికైనారు. ఆయన దామోదరం సంజీవయ్య మంత్రివర్గంలో 1960వ సంవత్సరం జనవరి 11వ తేదీ నుండి 1962వ సంవత్సరం మార్చి 11వ తేదీ వరకు ప్రణాళిక అభివృద్ధి, పంచాయతీరాజ్, సమాచార, ప్రచారం, పర్యాటక శాఖ మంత్రిగా పనిచేసారు. ప్రణాళిక శాఖా మంత్రిగా ఆయన చేపట్టిన కార్యక్రమాలు, ఆ శాఖను ఆయన నడిపించిన తీరు తెన్నులు జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు పొంది ఆంధ్రప్రదేశ్ గౌరవ ప్రతిష్టలను ఇనుమడింప చేసాయి..ఒకప్పటి పాత్రికేయుడిగా, ప్రతిరోజూ ఒక ప్రెస్‌నోట్‌తో పాత్రికేయులకు బాగా పని కల్పించేవారు. భాషావేత్త అయిన రంగారెడ్డి ఇంగ్లీషు, తమిళం, తెలుగు, హిందీ, ఉర్దూలలో అనర్గళంగా మాట్లాడేవారు. 1968వ సంవత్సరములో స్థానిక సంస్థల నియోజకవర్గం నుండి విధాన పరిషత్తుకు పోటీ లేకుండా ఎన్నికైన రంగారెడ్డి 15.07.1968 నుండి 13.03.1972 వరకు విధాన పరిషత్తు చైర్మన్ గా పనిచేశారు. ఆయన విధాన పరిషత్తు చైర్మన్ గా సభా కార్యక్రమాలను నడిపించిన తీరు, ఆవలంభించిన విధానాలు, అన్ని పక్షాల సభ్యుల మన్ననలు, ప్రశంసలను పొందాయి. 1970వ దశకపు చివర్లో ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ మూడు వర్గాలుగా చీలిపోయినప్పుడు, ఇందిరా గాంధీకి ససేమిరా మద్దతును ఇవ్వకూడదని నిశ్చయించుకొని, పిడతల రంగారెడ్డి తన వర్గంతో అప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న జనతా పార్టీలో చేరారు. 1972వ సంవత్సరములో గిద్దలూరు నియోజకవర్గం నుండి ఐదవ శాసనసభకు ఎన్నికైన ఆయన, 1972–1974 సంవత్సరాల మధ్య కాలంలో స్పీకరుగా పనిచేసి ఆ పదవికి కీర్తి ప్రతిష్టలు తీసుకు వచ్చారు. జలగం వెంగళరావు మంత్రి వర్గంలో రంగారెడ్డి ఆర్థిక, వాణిజ్య పన్నులు గృహనిర్మాణం, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రిగా పనిచేసారు. ఆయన 1978వ సంవత్సరము ఆరవ శాసనసభకు, 1985వ సంవత్సరము ఎనిమిదవ శాసనసభకు గిద్దలూరు నియోజకవర్గం మండి ఎన్నికైనారు. 1985 ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు తెలుగుదేశం పార్టీ ఆయనకు మద్దతునిస్తూ గిద్దలూరు శాసనసభా నియోజక వర్గంలో అభ్యర్థిని నిలబెట్టలేదు. ఆ ఎన్నికలలో గెలిచిన రంగారెడ్డి, ఆ తరువాత తెలుగుదేశం పార్టీలో చేరి, మరణించే దాకా తెలుగుదేశం లోనే కొనసాగారు. 1985వ సంవత్సరములో ప్రోటెం స్పీకరుగా బాధ్యతలను నిర్వహించారు. శాసనసభకు మంత్రి మండలి సమిష్టి బాధ్యత వహించే పేరుతో ఒక మంత్రి తరపున వేరొక మంత్రి సమాధానాలు ఇవ్వడం, ముఖ్యమంత్రి పేరున వున్న సభా కార్యక్రమాన్ని ఇతర మంత్రులు నిర్వహించడం ఒక అలవాటుగా మారకూడదని అనివార్య కారణాల వల్లనో లేదా కొన్ని ప్రత్యేక పరిస్థితుల కారణంగానే ఆ విధంగా చేయాలని పేర్కొంటూ 1974 జనవరి 23వ తేదీన పిడతల రంగారెడ్డి స్పష్టంగా రూలింగు ఇచ్చి తమ వ్యక్తిత్వాన్ని చాటి చెప్పారు. రంగారెడ్డి, 1969లో ట్రినిడాడ్, టుబాగో, 1971లో మాల్టాయ్ దేశాలలో జరిగిన కామన్ వెల్త్ పార్లమెంటరీ సదస్సులలో పాల్గొన్నారు. అమెరికా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ రష్యా మొదలైన దేశాలలో పర్యటించారు. విధాన పరిషత్తు చైర్మన్ గా, శాసనసభ స్పీకరుగా ఎంతోమందికి ఆదర్శ ప్రాయులైన పిడతల రంగారెడ్డి 1991 సంవత్సరము జూలై ఒకటవ తేదీన మరణించారు.

# ప్రతిభ గల దర్శకులు ప్రకాశరావు



కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే అని నిరూపించారు ప్రఖ్యాత సినీ దర్శకులు తాతినేని ప్రకాశరావు. టూరింగ్ టాకీస్‌లో అసిస్టెంట్ ఆపరేటర్ వుద్యోగంతో ప్రారంభించి, అందిన అవకాశాలను అంది పుచ్చుకుని, సహాయ దర్శకునిగా తన లక్ష్యానికి బాటలు వేసుకుని, గొప్ప దర్శకునిగా నిలిచి పోయారు. వివిధ భాషల్లో ఆయన దర్శకత్వం వహించిన చిత్రాలలో అధికంగా శత దినోత్సవాలు జరుపు కోవడం విశేషం. టి.ప్రకాశరావు లేదా తాతినేని ప్రకాశరావు (నవంబరు 24, 1924 – జూలై 1, 1992) సుప్రసిద్ధ తెలుగు, తమిళ, హిందీ సినిమా దర్శకులుగా ఖ్యాతి గడించారు. కృష్ణా జిల్లా కపిలేశ్వర పురంలో జన్మించారు. సినిమా రంగంలో యల్.వి.ప్రసాద్ షావుకారు సినిమాకు, కె.వి.రెడ్డి గారి వద్ద పాతాళ భైరవి సినిమాకు అసిస్టెంటుగా పని చేశారు. తర్వాత పరివర్తన, పల్లెటూరు, జయం మనదేరా మొదలైన ఎన్నో తెలుగు చిత్రాలకు దర్శకత్వం వహించారు. శివాజీ గణేశన్, జెమినీ గణేశన్, యం.జి.ఆర్. మొదలైన అగ్రనటులతో ఎన్నో తమిళ చిత్రాలకు దర్శకత్వం వహించారు. హిందీలో దాదాపు పెద్ద నటులందరి తోనూ 25 పైగా చిత్రాలకు దర్శకత్వం వహించారు. సుమారు 60 పైగా దర్శకత్వం వహించిన వాటిలో కొన్ని చిత్రాలు శతదినోత్సవాలు జరుపు కున్నాయి. ఆయన తాష్కెంట్ చలన చిత్రోత్సవం లోను, ఉజ్ బెకిస్థాన్ లోను రెండు సార్లు డెలిగేషన్ లో పాల్గొన్నారు. కొత్త తరం దర్శకులుగా, తెలుగు చిత్రసీమకు చక్కని చిత్రాలు అందించగల ప్రతిభ గల దర్శకులుగా 50వ దశకంలో తాతినేని ప్రకాశరావు, సి.ఎస్.రావు, డి. యోగానంద్, కె.బి. తిలక్, ఆదుర్తి సుబ్బారావు లను పరిగణించేవారు. వారంతా యువరక్త ప్రభావ ఫలితంగా కుటుంబ కథా చిత్రాలు, ప్రయోగాత్మక, ప్రయోజనాత్మక చిత్రాలను రూపొందించినవారే. అంతేకాదు వారి చిత్రాల్లో మనోల్లాస పాటలకూ ప్రాధాన్యత ఉండేది. తాతినేని ప్రకాశరావు పుట్టింది 1924లో నవంబరు 24. కృష్ణాజిల్లాలోని కపిలేశ్వరపురంలో. తండ్రి వీరరాఘవయ్య కాంగ్రెస్‌వాది. అయినా విప్లవ భావాలుండేవి. ప్రకాశరావుని దత్తత తీసుకున్న చిన్న తాత సుబ్బయ్య ఆయనలోని విప్లవ ఆలోచనల కారణం గానే ప్రకాశరావును తండ్రి వద్దకు పంపేసారు. తండ్రి నుంచి రాజకీయం, విప్లవ భావాలు వారసత్వంగా సంక్రమించడంతో పాటు, అదనంగా సినిమా ఆసక్తి ఏర్పడింది. టూరింగ్ టాకీస్‌లో ఉచితంగా సినిమాలు చూసే అవకాశం కలిగించుకున్నారు. చిన్న తనంలోనే విద్యార్థిగా వుంటూనే రాజకీయాలు వేపు ఆసక్తి చూపారు. ఆయన ఉచితంగా సినిమా చూసే టూరింగ్ టాకీస్‌లో అసిస్టెంట్ ఆపరేటర్ వుద్యోగం సంపాదించు కున్నారు. అదీ వదిలేయాల్సి వచ్చింది కొంత కాలానికి. ప్రజానాట్య మండలి వేపు, కమ్యూనిస్ట్ సిద్ధాంతాలు వేపు ఆకర్షితులయ్యారు తాతినేని ప్రకాశరావు. ప్రజానాట్యమండలి ప్రదర్శించే కళా కార్యక్రమాలను నిర్వహించే పనిలో పడ్డారు. మీటింగు కని ప్రకాశరావు 1946లో మద్రాసు వెళ్లగా, అక్కడ దర్శకుడు ఎల్.వి.ప్రసాద్‌తో పరిచయం ఏర్పడగా అది పెంపొందించు కున్నారు. మళ్ళీ కృష్ణాజిల్లాక తిరిగి వచ్చేసినా, ఏడాది పూర్తి కాకుండానే తను నిర్వహించే రాజకీయ సాంస్కృతిక వ్యవహారాలకు స్వస్తి చెప్పి, మద్రాసు చేరుకుని ఎల్.వి.ప్రసాద్ దర్శకత్వంలో కె.ఎస్.ప్రకాశరావు హీరోగా రూపొందిన ద్రోహి చిత్రానికి అసిస్టెంట్ డైరక్టర్ అయ్యారు. ఎల్.వి.ప్రసాద్ వద్దనే మనదేశం, సంసారం, షావుకారు, పెళ్ళి చేసి చూడు చిత్రాలకు. కె.వి.రెడ్డి వద్ద పాతాళ భైరవి చిత్రానికి సహాయ దర్శకుడుగా పనిచేసారు. పీపుల్స్ ఆర్ట్స్ సంస్థ నిర్మించిన పల్లెటూరు చిత్రంలో దర్శకుడయ్యారు ప్రకాశరావు. సంక్రాంతి పండుగ సందర్భంగా సంబరాలు, గ్రామాల్లో ఉండే చెడుగుడు ఆట వంటివి అత్యంత సహజంగా చిత్రీకరించడమే కాకుండా సంక్రాంతి పండుగ గురించి ఒక పాట, దేశభక్తిని ప్రబోధించే పాట ఒకటి, తెలుగు తేజం వివరించే చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా.. పాటని చిత్రీకరించారు. ఎన్టీఆర్, ఎస్వీఆర్, సావిత్రి, నాగభూషణం ఈ చిత్రాలకి ముఖ్య పాత్రధారులు. పల్లెటూరు అందాలు, ఆనందాలు వర్ణించిన ఈ చిత్రం 1952లో విడుదలై విజయం సాధించింది. 1953లో ఎన్టీఆర్ నటించిన పిచ్చి పుల్లయ్యని డైరక్ట్ చేసారు. తరువాత అన్నాచెల్లెలు నాటకం ఆధారంగా అక్కినేని, ఎన్టీఆర్, సావిత్రి ప్రధాన పాత్రలు పోషించగా పరివర్తన చిత్రం రూపొందించారు. ఈ చిత్రం తమిళంలో డబ్ అయి ఘన విజయం సాధించింది. 1954లో విడుదలైన ఆ చిత్రంలో నీతి నియమాలు, మానవతా విలువులు ఆదర్శాలు చక్కగా చిత్రీకరించారు. అక్కినేనితో నిరుపేదలు చిత్రాన్ని తీసి 1954లోనే విడుదల చేసారు. 1959లో విడుదలైన ఇల్లరికం సాధించిన విజయం అందరికీ తెలిసిందే. 1958లో 'అమర్‌దీప్' అనే హిందీ చిత్రానికి దర్శకత్వం వహించడం ద్వారా బాలీవుడ్ లోనూ ప్రవేశించారు. జయం మనదే, మా బాబు, మైనర్ బాబు, సంసారం, చిరంజీవి రాంబాబు, గాలి పటాలు, గంగా భవాని, పొగరు బోతు, ఆశా జ్యోతి, భారతంలో అర్జునుడు తదితర చిత్రాలకు తెలుగులో దర్శకత్వం వహించారు. తాతినేని ప్రకాశరావు కజిన్ అయిన తాతినేని రామారావు, ప్రకాశరావు వద్ద అసిస్టెంట్ డైరక్టర్‌గా పనిచేసి ఆయన కూడా ఆయన బాటలో ప్రయాణం చేసి, తెలుగు చిత్రాలు, హిందీ చిత్రాలు డైరక్ట్ చేసారు. హిందీలో స్టార్ డైరక్టర్‌గా పేరు తెచ్చుకున్నారు. కె.ప్రత్యగాత్మ కూడా తాతినేని ప్రకాశరావు శిష్యుడే. ప్రత్యగాత్మ హిందీ చిత్ర రంగాన్నీ ఏలారు కె.పి.ఆత్మగా. వి.మధుసూదన రావు, గుత్తా రామినీడు, కె. హేమాంబరధర రావు, తాతినేని ప్రకాశరావు వద్దనే దర్శకత్వ శాఖలో శిక్షణ పొంది హిట్ చిత్రాల దర్శకులుగా రాణించారు. తెలుగు హిందీ భాషలలో కొన్ని చిత్రాలను డైరక్ట్ చేసిన టి.ఎల్.వి.ప్రసాద్, తాతినేని ప్రకాశరావు కుమారుడు. ఆయన తాతినేని ప్రసాద్ కూడా కొన్ని చిత్రాలను డైరక్ట్ చేసారు. వినోదంతో పాటు విజ్ఞానం కూడా అందించాలని సమాజంలోని సమస్యలను కూడా చర్చించాలని, కుటుంబ పరమైన సమస్యలు, సరదాలు చక్కగా చూపించాలని ప్రయత్నించి, సఫలం చెందేవారు. దర్శకుడుగా, అందుకే తాతినేని ప్రకాశరావు చిత్రాలలో కథబీ కథనం నాటకీయంతో ఆకట్టుకునేలా ఉండేది. తాతినేని ప్రకాశరావు 1992, జూలై 1న మృతి చెందారు.

# విత్తన జీవితం ... దేశానికి రైతు సేవ అంకితం



ప్రతి సంవత్సరం జూలై 1న నిర్వహించే ప్రపంచ వ్యవసాయ దినోత్సవం, మానవ జాతి జీవనాధారమైన వ్యవసాయ రంగ ప్రాముఖ్యతను గుర్తుచేసే సందర్భం. ఈ రోజు అన్నదాతల కృషిని గౌరవించడం, వ్యవసాయ రంగానికి అంకితభావంతో పని చేసే ప్రతి ఒక్కరికి అభినందన తెలిపే ఉదాత్త సందేశాన్ని ప్రసారం చేస్తుంది. ఇది కేవలం ఒక దినోత్సవం మాత్రమే కాదు... భవిష్యత్తు ఆహార భద్రతకు, పర్యావరణ పరిరక్షణకు, గ్రామీణాభివృద్ధికి, సమాజ సమతుల్యతకు మూలమైన వ్యవసాయాన్ని మనస్ఫూర్తిగా ఆలోచించే రోజు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం జూలై 1న ప్రపంచ వ్యవసాయ దినోత్సవాన్ని నిర్వహించడం ఒక భావోద్వేగ పూరిత సందేశాన్ని అందిస్తుంది. వ్యవసాయ రంగం కేవలం ఆహారం పండించే వృత్తిగా మాత్రమే కాకుండా మానవ జీవన రేఖగా, పర్యావరణ పరిరక్షకంగా, సమాజాభివృద్ధికి ప్రేరణగా నిలుస్తోంది. ఈ దినోత్సవం సందర్భంగా అన్నదాతల కృషికి అభినందన తెలుపుతూ, భవిష్యత్ సవాళ్లను పరిష్కరించే దిశగా సామూహిక చింతన అవసరమవుతుంది. వ్యవసాయం కేవలం పంటలు పండించడం అనే అర్థానికి మాత్రమే పరిమితమయ్యే రంగం కాదు. ఇది ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక, కోట్లాది మందికి ఉపాధి మార్గం, సమాజ సంస్కృతికి ప్రాణనాడి, పర్యావరణ సమతుల్యతకు నిర్ధారక శక్తి. గ్రామీణ జీవితానికి పునాది వేసే వ్యవసాయం మన సంస్కృతి, ఆచారాలతో సైతం జతపడి ఉంది. పండుగలు, పంటల కట్టుబాట్లు, వర్షాకాలపు వేడుకలు అన్నీ వ్యవసాయ దశల ఆధారంగా రూపుదిద్దుకున్నవే. వ్యవసాయ రంగం ప్రపంచ జనాభాలో దాదాపు 26 శాతం మంది ఉద్యోగ అవకాశాలపై ప్రభావం చూపుతోంది. ప్రపంచ వ్యాప్తంగా రెండు బిలియన్ మందికి పైగా ప్రజలు నేరుగా వ్యవసాయ సంబంధిత రంగాల్లో పని చేస్తున్నారు. భారతదేశం లోనే సుమారు 54 శాతం మంది ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. 2023– 24 గణాంకాల ప్రకారం భారత దేశంలో వ్యవసాయ రంగం జాతీయ స్థూల ఉత్పత్తిలో సుమారు 18.3 శాతం వాటా కలిగి ఉంది. ఈ రంగం ద్వారా ముడి సరుకులు, ఆహారం, జాతికి జీవనాధారం లభించడమే కాకుండా, పలు పరిశ్రమలకు మౌలిక మద్దతు లభిస్తోంది. ఉదాహరణకు, పత్తి, చెరకు, నూనె గింజలు, ధాన్యాలు వంటి పంటల ద్వారా వస్త్ర, చక్కెర, నూనె పరిశ్రమలు అభివృద్ధి చెందుతున్నాయి. వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లలో వాతావరణ మార్పులు కీలకంగా ఉన్నాయి. అంతర్జాతీయ స్థాయిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో పంటల దిగుబడిపై దుష్ప్రభావం పడుతోంది. ఐపీసీసీ నివేదికల ప్రకారం 2050 నాటికి వర్షాధారిత సాగు ప్రాంతాలలో 10– 25 శాతం దిగుబడి తగ్గే ప్రమాదం ఉంది. భారత దేశంలో తూర్పు రాష్ట్రాల నుంచి పశ్చిమ ప్రాంతాల దాకా వాతావరణ అస్థిరతలు రైతులకు నష్టాలను కలిగిస్తున్నాయి. నీటి కొరత, భూసార హీనత, వ్యవసాయ రుణ భారం, మార్కెటింగ్ లో అసమతుల్యత, మధ్యవర్తుల వలయంలో రైతు ఆదాయం తగ్గిపోవడం వంటి అంశాలు రైతుల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయి. ఇంకా, భారత దేశంలో రైతు ఆదాయం నామమాత్రంగా పెరుగుతోంది. 2017 నుండి 2023 మధ్య కాలంలో దేశ వ్యాప్తంగా రైతుల సగటు నెలవారీ ఆదాయం రూ. 8,000– 10,000 మధ్యగానే ఉందని 'ఎన్ఎస్ఎస్ఓ' నివేదికలు సూచిస్తున్నాయి. ఈ ఆదాయంతో కుటుంబ ఖర్చులు, విత్తనాలు, ఎరువులు, కూలీల ఖర్చులు మిళితం చేస్తే వ్యవసాయాన్ని కొనసాగిం చటం చాలా కష్టమైనదిగా మారింది. ఫలితంగా యువత వ్యవసాయాన్ని వదిలి ఇతర రంగాల్లో ఉద్యోగాల కోసం వలస బాట పడుతున్నారు. ప్రపంచ జనాభా వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, భవిష్యత్తు ఆహార అవసరాలను తీర్చాలంటే వ్యవసాయ రంగం సామర్థ్యాన్ని గణనీయంగా అభివృద్ధి చేయా ల్సిన అవసరం ఉంది. వ్యవసాయ రంగానికి ఆధునికతను చేర్చడం అత్యవసరమవుతోంది. స్మార్ట్ ఫార్మింగ్, డ్రోన్ సాంకే తికత, భూసార పరీక్షా పద్ధతులు, మైక్రో ఇరిగేషన్ పద్ధతులు, డిజిటల్ మార్కెట్ ప్లాట్‌ఫామ్‌లు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు వంటి ఆధునిక విధానాల ద్వారా వ్యవసాయాన్ని సమర్థవంతంగా తీర్చిదిద్దవచ్చు. దీనివల్ల నూతన తరం యువత వ్యవసాయాన్ని ఆదాయ సాధక రంగంగా భావించే అవకాశముంది. అంతేకాదు, సుస్థిర వ్యవసాయ విధానాలను అవలంబించడం ద్వారా పర్యావరణానికి హాని లేకుండా సాగు కొనసాగించవచ్చు. జీవ వ్యవసాయం, సహజ వ్యవసాయం, మల్చింగ్, ఇంటిగ్రేటెడ్ క్రాప్ మేనేజ్‌మెంట్ వంటి పద్ధతులు భవిష్యత్‌లో వ్యవసాయ భద్రతను నిర్ధారించ గలవు. ప్రపంచ వ్యవసాయ దినోత్సవం వ్యవసాయ రంగానికి నూతన దిశలను సూచించే, రైతులకు మానసిక, సాంకేతిక, ఆర్థిక మద్దతును చాటే ఒక చైతన్య దినంగా నిలవాలి. ఈ రోజు రైతు సమస్యలపై చర్చించడమే కాకుండా, సమగ్ర వ్యవసాయ విధానాలు, గవర్నెన్స్‌లో వ్యవసాయానికి ప్రాధాన్యత, విద్యా రంగంలో వ్యవసాయాన్ని ప్రధానాంశంగా చేర్చడం వంటి అంశాలపై దృష్టి సారించాలి. రైతు చెమటే మన దేశ అభివృద్ధికి మూలాధారం. ఆ చెమట విలువను గుర్తించడం, వ్యవసాయ రంగాన్ని ఆదునికతతో మేళవించడం మనందరి బాధ్యత. వ్యవసాయం మన వంటలపై మాత్రమే కాదు – మన దేశపు భద్రత, మనుగడ, సమాజ సంస్కృతి, పర్యావరణపై ప్రభావం చూపే రంగం. అలాంటి రంగానికి అంకితమైన ఈ దినోత్సవాన్ని కేవలం జ్ఞాపకార్థ దినంగా కాక, రైతు జీవితాన్ని వెలిగించే ఉద్యమ దినంగా మలచుకుందాం.

# విద్యను వ్యాపారం చేస్తున్న విద్యాసంస్థలపై దాడులు తప్పవు

**ఫిర్యాదులుచేసిన,ముడుపులకు ఆశపడి స్పందించని మండల, జిల్లా విద్యాధికారులు..**

**విద్యాధికారులను సస్పెండ్ చేయాలి.**

**ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం.**




**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** విద్యా వ్యాపారం చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల పై అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ దాడులు చేస్తామని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం హెచ్చరించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట ప్రీతం మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో,జిల్లాలో ప్రస్తుత పరిస్థితులను,చూసుకున్నట్లయితే ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు అడ్మిషన్ పేరిట అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నారని,అసలు అడ్మిషన్ ఫీజుతీసుకొవచ్చాతీసుకోరాద! అనివిద్యార్థులువారితల్లిదండ్రులు తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నదని,ది తెలంగాణ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ (రెగ్యులేషన్ ఆఫ్ అడ్మిషన్ ఆఫ్ ప్రొహిబిషన్ ఆఫ్ క్యాపిటల్ ఫీ) ఆక్ట్ 1983 , ఆక్ట్ నెంబర్ 5 ఆఫ్ 1983 చట్టం ప్రకారం అడ్మిషన్ఫీజును ప్రైవేట్ ,కార్పొరేట్ పాఠశాలలు తీసుకోరాదని చట్టం చెప్తుందని,ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ధనార్జనే ధ్యేయంగా పెట్టుకొని విద్యార్థుల నుండి 2000 నుండి 5000 రూపాయల వరకు అడ్మిషన్ ఫీజుల పేరిట వసూలు చేయడం జరుగుతుందని, అడ్మిషన్ ఫీజు చెల్లించకుంటే మా పాఠశాలలో ప్రవేశం అడ్మిషన్ లేదని తల్లిదండ్రులను ఇబ్బందుల గురి చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా ఒకవేళ ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు పాఠ్యపుస్తకాలను విక్రయించాలంటే రాష్ట్రవిద్యాధికారులు జిల్లా విద్యాధికారులు ఇచ్చిన ఆదేశాల ప్రకారంనో ప్రాఫిట్ నో లాస్ ప్రింటింగ్ ఖర్చుతోటి విద్యార్థులకు విక్రయించాల్సిందిగా ఉన్నదని,కానీ లాభ పేక్షతోటి 1100 వందలకు దొరికేపుస్తకాలను 7500 వందలకువిక్రయిస్తున్నారు. వాస్తవానికి ఎస్.సి.ఇ.ఆర్.టి (స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసర్చ్ అండ్ ట్రైనింగ్) నిబంధనల ప్రకారం సెలబస్నిబోధించకుండా ఇప్పుడే అవసరంలేనటువంటి ఐఐటీ లీడ్,డీడాక్,కోడింగ్ ,డీకోడింగ్ లాంటి విచిత్రమైన పుస్తకాలను ముద్రించి ప్రైవేట్ ,కార్పొరేట్ పాఠశాలలు సొమ్ము చేసుకుంటున్నాయి. ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు ఎస్.సి.ఇ.ఆర్.టి స్పష్టమైన సిలబస్ ను ప్రకటించినప్పటికీ దానిని అమలు చేయడంలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు అమ్ముడుపోయి విద్యాశాఖ విఫలమైందని ఆయన అన్నారు. తరగతుల వారిగా విద్యార్థుల బ్యాగ్ బరువులు చూసుకున్నట్లయితే 15-30 కిలోల బరువు మోస్తున్నారు. ఈ విచిత్ర పుస్తకాలతో అటు మానసికంగా ,ఈ బరువులతో ఇటు భౌతికంగా విద్యార్థుల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపెడుతుందని ,అధిక ధరలకు పాఠ్య పుస్తకాలను విక్రయిస్తూ కోట్లరూపాయలను దండుకుంటున్నారని ఆయన అన్నారు. ఫీజుల నియంత్రణ చట్టం అమలు కాకపోవడం వల్ల ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు దొరికినంత ఫీజులను దోచుకోవడం జరుగుతుందని, జీవో ఎంఎస్ నెంబర్ 1ప్రకారం పాఠశాలలను నిర్వహించాలని, జీవో నెంబర్ 91 ప్రకారం పాఠశాల పేర్ల ప్రక్కన, కింద తోక పేర్లను పెట్టరాదని, స్పందించని విద్యాధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.నియమ నిబంధనలు పాటించకుండా పాఠశాలలను నడుపుతే దాడులు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు మొలుగూరి నితిలేష్, జిల్లా కోశాధికారి ఎల్కపల్లి సురేష్, రామగుండం మండల అధ్యక్షులు మాతంగి సాగర్, ధనాల దినేష్, తడిగొప్పుల సాయి అనుప్, గంద్రెటి శివ, కార్తీక్ తదితరులుపాల్గొన్నారు.

## ఎం జె పి బాలుర హాస్టల్ బిల్డింగ్ మార్చాలని అదనపు కలెక్టర్ కు వినతి పత్రం



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** గోదావరిఖని సప్తగిరి కాలనీ బీసీ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ విషయమై గోదావరిఖని సప్తగిరి కాలనీ బీసీ వెల్ఫేర్ హాస్టల్ బిల్డింగ్ శిథిలావస్తులు ఉంది దానికి ఈ వర్షాకాలం చుట్టూ పరిసర ప్రాంతాల్లో వాటర్ ఉండడం ద్వారా విద్యార్థులకు ప్రమాదం కలిగే అవకాశాలు ఉన్నందున వారి తల్లిదండ్రుల సూచనల మేరకు నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ మూమెంట్ జిల్లా కమిటీ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల కమిషనర్ అరుణశ్రీ కి వినతి అందించడం జరుగింది. బిల్డింగ్ కట్టి చాల రోజులు అయినందున బిల్లింగ్ శిథిలావస్తులో ఉంది దాన్ని రిపేర్ చేయకపోవడం విద్యార్థులకు ఇబ్బందిగా మారిందని,వర్షాకాలం ఏదైనా జరిగితే పిల్లలు ప్రమాదానికి గురై అవకాశం ఉందని పిల్లల తల్లిదండ్రులుభయభ్రాంతులకు గురవుతున్నారని కావున బిల్డింగ్ మార్చి వేరే చోటకి విద్యార్థిని విద్యార్థులకు సురక్షితమైన బిల్లింగ్ చూసి వారిని అక్కడికి చేర్పించాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ మూమెంట్ జిల్లా కమిటీ సభ్యులు జిల్లా అధ్యక్షులు వడ్లకొండ మహేందర్ గౌడ్,జిల్లాలీగల్ సెల్ అధ్యక్షులు నామతాబాద్ కిరణ్ జీ, మశబతుల పవన్ వినతి పత్రం అందించడం జరిగింది.

## గుర్తింపు సంఘం (ఏ.ఐ.టి.యు.సి) యూనియన్ తో 7 వ స్ట్రక్చర్ మీటింగ్



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం జూన్ 30** సింగరేణి కార్మికుల పలు సమస్యలపై జి.ఎం జి.దేవేందర్ అధ్యక్షతన మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఈ రోజు తేదీ: 30.06.2025, నాడు గుర్తింపు కార్మిక సంఘం (ఏ.ఐ.టి.యు.సి) మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ,రామకృష్ణాపూర్ సెక్రటరీ అక్బర్ అలీ,మరియు ఏఐటి యుసి నాయకులతో నిర్మాణాత్మక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశం లో జి.ఎం జి.దేవేందర్ గారు గుర్తింపు సంఘం నాయకులతో మాట్లాడుతూ...సంస్థ అభివృద్ధిలో ఉత్పత్తి ఉత్పాదకత లో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైనది అని సింగరేణి సంస్థ ఉత్పత్తి మరియు ఉత్పాదకత లోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి కూడా ఎక్కువ ప్రదాన్యతను ఇస్తుంది అని తెలిపారు. ఈ సందర్భంగా గడిచిన సమావేశంలో జరిగిన పనుల యొక్క పురోగతి గురించి చర్చించారు.ఈ సందర్భంగా జి.ఎం జి.దేవేందర్ మాట్లాడుతూ... గుర్తింపు సంఘం నాయకులు ప్రస్తావించిన పనులను పరిష్కరించ వలసిందిగా..సంబంధిత అధికారులను ఆదేశించారు.ఇప్పటి వరకు ఏవిధముగా ఉత్పత్తి లక్ష్య సాధనలో సహకరించారో ఇక ముందు కూడా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో.. ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్,మందమర్రి ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, ఏరియా ఇంజనీర్ వెంకటరమణ,ఎస్ కే గ్రూప్ ఏజెంట్ ఖాదీర్,ఐ.ఈ.డి, ఎస్.ఈ కిరణ్ కుమార్, సివిల్ ఎస్.ఇ రాము, రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, సీనియర్ అధికారులు, ఏఐటీయూసీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఆర్టిజన్ విద్యుత్ కార్మికులతో చర్చలు జరిపాలి

**కార్మికుల కన్వర్షన్ డిమాండ్ ని పరిష్కరించాలి**

**లేనిచో జులై 14 ఉదయం 6 గంటల నుంచి నిరవధిక సమ్మెలో పాల్గొంటాం.**

**టివిఏసి జేఏసి పెద్దపెల్లి జిల్లా కో చైర్మన్ దుర్గం విశ్వనాథ్**



**అగ్నిధార న్యూస్,(రామగుండం):** రాష్ట్ర ప్రభుత్వం, విద్యుత్ యాజమాన్యం ఆర్టిజన్ కార్మికులతో చర్చలు జరిపి ఆర్టిజన్ కార్మికుల కన్వర్షన్ డిమాండ్ ని పరిష్కరించాలని టివిఏసి జేఏసి పెద్దపెల్లి జిల్లా కో చైర్మన్ దుర్గం విశ్వనాథ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పెద్దపల్లి జిల్లా ఆర్టిజన్ కార్మికులు రామగుండం ట్రాన్స్కో డివిజన్ ఆఫీస్ ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి విశ్వనాథ్ రామగుండం డివిజన్ ముఖ్య నాయకులు ఆవుల మహేష్, కొంకటి శ్రీనివాస్ లతో కల్సి హాజరై మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 20 వేల మంది ఆర్టిజన్ కార్మికులని విద్యార్హత బట్టి కన్వర్షన్ చేయాలన్నారు, టీవీఏసి జేఏసీ ఆధ్వర్యంలో గత తొమ్మిది నెలల నుండి అనేక దఫాలుగా ప్రభుత్వానికి , యాజమాన్యానికి తమ యొక్క సమస్యలను విన్నవించుకున్నా కూడా ఎటువంటి స్పందన లేకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్టిజన్ కార్మికులు సమ్మెబాట పట్టారన్నారు.... ఇప్పటికైనా ప్రభుత్వం, యాజమాన్యం తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. లేనిచో జూలై 14 వ తారీకు రోజున చేసే నిరవధిక సమ్మె కు పెద్దపల్లి జిల్లా ఎన్పీడీసీఎల్ ట్రాన్స్కో జెన్కో ఆర్టిజన్ కార్మికులందరూ యూనియన్ కు అతీతంగా పాల్గొనీ ఆర్టిజన్ కార్మికుల కన్వర్షన్ సాధనకై ముందుకు వచ్చి సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. కిరణ్ కుమార్, శ్రీనివాస్, శ్యామ్, అంజద్, కృష్ణ, శ్రీనివాస్, మధుకర్ రెడ్డి, మహేందర్, సాజిద్ పాషా, శ్రీను, మధు, తదితరులు పాల్గొన్నారు

## పదవీ విరమణ పొందుతున్న అధికారికి ఘనంగా వీడ్కోలు..



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం జూన్ 30** ఏరియా ఇంజనీర్ ఈ ఎం వెంకటరమణ, జి.ఎం పి.ఏ ప్రసాద్,మరియు బుచ్చయ్య జూనియర్ ఆఫీసర్ జి.ఎం ఆఫీస్, వీరు సుదీర్ఘకాలంగా సింగరేణికి సేవలు అందించి పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా జనరల్ మేనేజర్ కార్యాలయ సిబ్బంది పదవి విరమణ వీడ్కోలు.. సన్మాన సభను,జి.ఎం కార్యాలయంలో.. జి.ఎం జి.దేవేందర్ ఆధ్వర్యంలో..ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ మాట్లాడుతూ...పదవీ విరమణ అనేది ప్రతి ఒక్క ఉద్యోగికి, అనివార్యమని అన్నారు. ఈ సందర్భంగా ఏరియా ఇంజనీర్ ఈ ఎం వెంకటరమణ, జి.ఎం పి.ఏ ప్రసాద్, మరియు బుచ్చయ్య జూనియర్ ఆఫీసర్ జి.ఎం ఆఫీస్,వీరు చేసిన సేవలను కొనియాడారు.వారి యొక్క పదవి విరమణ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వారు కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ్ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, జి.ఎం కార్యాలయ పిట్ సెక్రటరీ గీతిక, జి.ఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షునిగా సాన రామకృష్ణారెడ్డి.



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షునిగా సాన రామకృష్ణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామ పరిధిలోగల ఆదర్శనగర్ సానా గార్డెన్లో సోమవారం జరిగిన ఎన్నిక లకు320 జి. డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ మాలేటి శ్రీనివాస్ రావు, జెడ్ సి జి సునీత ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. ప్రధాన కార్యదర్శిగా నల్లవెల్లి శంకర్, కోశాధికారిగా డాక్టర్ పి విజయ్ కుమార్ నియమితులయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా ఇనగంటి భాస్కరరావు, బోనాల వెంకటస్వామి, క్లబ్ సర్వీస్ చైర్మన్గా మచ్చ గిరి రాము, క్లబ్బు సభ్యత్వ చైర్మన్గా సిహెచ్ లింగమూర్తి, క్లబ్ మార్కెట్ చైర్ మెన్ గా జబ్బార్ ఖాన్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ గా కోలేటి మారుతి, బండ సాయి శంకర్, తిమ్మరాజు శరత్ కుమార్, క్లబ్ అడ్మినిస్ట్రేషన్ చైర్మన్ గా కోలేటి చంద్రశేఖర్, క్లబ్బు ఎల్ సి ఎఫ్ చైర్ పర్సన్ గా చొప్పరి సంతోష్ ఎన్నికయ్యారు. దీంతో నియమితులైన అధ్యక్ష కార్యదర్శులతోపాటు కోశాధికారి విజయ్ సాన రామకృష్ణారెడ్డి, నల్లవెల్లి శంకర్, పి విజయ్ కుమార్ లను, సభ్యులు ఘనంగా సన్మానించారు.

## ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి చేస్తాం

**వెల్దండ సింగిల్ విండో డైరెక్టర్, కాంగ్రెస్ నాయకులు మట్ట వెంకటయ్య గౌడ్**



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో గ్రామాలను అన్ని విధాల అభివృద్ధి పరుస్తామని వెల్దండ సింగిల్ విండో డైరెక్టర్, కాంగ్రెస్ నాయకుడు మట్ట వెంకటయ్య గౌడ్ అన్నారు. సోమవారం వెల్దండ మండలం చొక్కనపల్లి గ్రామంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో 12 విద్యుత్ స్తంభాలను మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు. స్తంభాలను గ్రామాల్లో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ నాయకులు, సాయి రెడ్డి, రషిద్, తిరుపతి రెడ్డి, ఎర్ర శీను, కిష్టాల్ , మారేపల్లి శ్రీను, జంగయ్య, సుమంత్ తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం

**ఎస్సి ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గుమ్మ కొండా రాములు**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామానికీ చెందిన చిక్కొండ పద్మ అనే మహిళ తన వ్యవసాయ పొలంలో నీటి గుంతలో పడి మరణించడం చెందింది. మరణించిన విషయం తెలుసుకున్న ఎస్ సి ఎస్టీ మానిటరింగ్ సభ్యులు జిల్లెల్ల మాజీ సర్పంచ్ గుమ్మ కొండా రాములు ,మృతురాలి కుటుంబాన్ని పరమార్శించి మృతురాలి భర్త చిక్కొండ కోటయ్య కు 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి, మృతురాలి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆధుకుంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో, గ్రామ దేవాలయ కమిటీ ఛైర్మెన్ కొమ్మగోని రవిగౌడ్,మాజీ కో ఆప్షన్ సభ్యులు గుమ్మకొండ బాల్ జంగయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎముక రవి, నాప మల్లయ్య, ఎస్ సి సెల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు అధ్యక్షులు మహేందర్, నాయకులు మొక్తాల బాల్ జంగయ్య, పెరుమాళ్ళ శ్రీశైలం,చిక్కొండ శ్రీశైలం,డొక్కా రమేష్, తాడేం పుల్లయ్య, మదన శ్రీను,చిక్కొండ పర్వతాలు, చిక్కొండ వెంకటయ్య, కట్ట రమేష్, మొక్తాల పవన్ తదితరులు పాల్గొన్నారు.

# వివిధ శుభకార్యం లో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన ఏదుల లింగయ్య కుమారుడు ప్రవీణ్ వివాహ వేడుకకు మరియు దేశముని నరేష్ పిల్లల నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపీపీ లక్ష్మీ దేవి రఘురాములు,రేణు రెడ్డి, సతీష్ మాదిగ,కాకి కృష్ణ, మండల కృష్ణయ్య,పవన్ వాల్మీకి,దేశముని రాములు, వెంకటయ్య యువజన కాంగ్రెస్ నాయకుడు కాకి శివ,బొల్లి బాల్రాం,తదితరులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాలలో మౌలిక వసతుల కల్పనపై నివేదిక





**...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**గోదావరిఖని జనరల్ ఆసుపత్రి మానిటరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):-** వైద్య కళాశాలలో మౌలిక వసతుల కల్పనపై నివేదిక పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గోదావరిఖని జనరల్ ఆసుపత్రి , వైద్య కళాశాలను వైద్య సంచాలకులు శివరాం ప్రసాద్, టీఎస్ఎంఐడీసీ ఈఈ విశ్వ ప్రసాద్ తో కలిసి హాస్పిటల్ మరియు వైద్య కళాశాలను పరిశీలించి అనంతరం కళాశాలలో నిర్వహించిన జిజిహెచ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వైద్య కళాశాల, టీచింగ్ ఆసుపత్రులలో మౌలిక వసతుల , ఫ్యాకల్టీ వివరాల పై రాష్ట్ర ప్రభుత్వం నివేదిక తయారు చేసేందుకు ప్రత్యేక కమిటీ రూపొందించిందని అన్నారు. జాతీయ వైద్య కౌన్సిల్ నియమించిన రాష్ట్ర వైద్య బృందం పర్యటించి నివేదిక తయారు చేసిందని అన్నారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్ కమిటీ సభ్యులు, డాక్టర్ రాజు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై సమిష్టి పోరు





**రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**

**ఘనంగా టీడబ్ల్యూజేఎఫ్ వనపర్తి జిల్లా తృతీయ మహాసభ**

**వనపర్తి జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు**

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:**తెలంగాణలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో జాప్యం చేస్తే రాష్ట్రవ్యాపిత ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు. ఆదివారం వనపర్తిలోని రెడ్డి సేవా భవనంలోని తపస్విని కిడ్స్ ప్లే స్కూల్ లో టీడబ్ల్యూజేఎఫ్ వనపర్తి జిల్లా తృతీయ మహాసభ ఘనంగా జరిగింది. ఈ మహాసభలో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జర్నలిస్టులకు

**అండగా నిలిచి సమస్యలపై పోరాడే ఏకైక యూనియన్**

టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడుతున్న యూనియన్ టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమే అని అన్నారు. అన్ని జిల్లాల్లో టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ బలపడుతుందని, ఈ నేపథ్యంలో అవగాహన లోపంతో ఫెడరేషన్ పై కొందరు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వానికి ఒక యూనియన్ వంత పాడితే.. ప్రస్తుత ప్రభుత్వా నికి మరో యూనియన్ వంత పాడు తుందని ఎద్దేవా చేశారు. జిల్లాల్లో టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ బలోపేతానికి చేస్తున్న జిల్లా నాయకులను మామిడి సోమయ్య ఈ సందర్భంగా అభినందించా రు.ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ... రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ 20 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ...**

జర్నలిస్టులకు గత ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ పథకాలు చేపట్టలేదని, జర్నలిస్టులకు అనేక సౌకర్యాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం కూడా జర్నలిస్టులకు మొండి చేయి చూపిందని అన్నారు. కనీసానికి వర్కింగ్ జర్నలిస్టులకు కొత్తగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వకుండా మూడు నెలలకోసారి స్టిక్కర్ల పేరుతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా జర్నలిస్టుల సంక్షేమంపై ఆలోచించి వారికి న్యాయం చేయాలని కోరారు. సీనియర్ జర్నలిస్టు అంబటి స్వామి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ మెంబర్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు, జోగులాంబ-గద్వాల జిల్లా అధ్యక్షుడు గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా నూతన కమిటీ ఎన్నిక**

**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వనపర్తి జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక్కెంది.**

అధ్యక్షుడుగా అంబటి స్వామి, ఉపాధ్యక్షులుగా శివన్న యాదవ్, కుమారస్వామి నాయుడు, దేగ శేఖర్, జే.పర్వతాలు, బండి రాజు, బాల ముకుందం, కార్యదర్శిగా రామకృష్ణారెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా శేఖర్, చెన్నయ్య, బాలరాజు, నాగభూషణం, కోశాధికారిగా పవన్ కుమార్, ఆర్గనైజన్ కార్యదర్శి విష్ణువర్ధన్ సాగర్, కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్, శివశంకర్, ముజీబ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటుగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఉస్సేన్, నిరంజన్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడిగా సహదేవ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికను ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ప్రకటించారు.

## ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం హర్యానాయక్ తండా గ్రామపంచాయతీ కి చెందిన. కేతావత్ దేవలి భర్త చిన్యా గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది.విషయం స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ వారి ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబానికి సానుభూతి తెలుపుతూ మృతుని కుటుంబానికి 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో,మాజీ సర్పంచ్ రఘుపతి నాయక్, గిరిజన ఐక్యవేదిక కో ఆర్డినేటర్ బి.ఆర్ ఎస్ యువ నాయకులు కొర్ర కృష్ణ నాయక్. లచ్య,హార్య,రమేష్ నాయక్, పాండు, తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్ నాయక్ కి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం హర్య నాయక్ తండా కి చెందినా మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు, గోపాల్ నాయక్ జన్మ దినం సందర్భంగా హైదరాబాదు లో తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ నీ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. ఈసందర్భంగా శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేద కుటుంబ ఇంటి నిర్మాణానికి చేయూత

ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మున్సిపాలిటీ లోని 16వ వార్డు హనుమాన్ నగర్ కు చెందిన రాజు నిరుపేద కుటుంబానికి చెందినవారు కావడంతో వారు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోవడంతో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ని సంప్రదించగా ఇంటి నిర్మాణం కోసం సిమెంట్ బస్తాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు ఉప్పల వెంకటేష్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం , తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, షకీల్ అహ్మద్, సైదులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగ్స్ పంపిణీ

ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్యా

మాజీ సర్పంచ్ శ్రీశైలం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండా పల్లి మండలంలోని దేవుని పడకల్ గ్రామంలో మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మాజీ సర్పంచ్ శ్రీశైలం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పించడం జరుగుతుందన్నారు విద్యార్థుల సంఖ్య ను పెంచి, బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు సుమారు 12,000 వేల రూపాయలతో విద్యార్థులకు 40 బ్యాగ్స్ ను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులు మాజీ సర్పంచ్ శ్రీశైలం కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, నాయకులు నవీన్, మల్లేష్, జంగయ్య, సాయి, ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్ టీచర్స్ చంద్రశేఖర్, అనంతలక్ష్మి, బౌరమ్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులను ఘనంగా సన్మానించిన పోలీస్ కమీషనర్

**శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి**
**పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ**



**అగ్నిధార న్యూస్,( రామగుండం):** రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి నేడు ఉద్యోగవిరమణ పొందిన పోలీస్ అధికారులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఘనంగా సత్కరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులు ఎస్.ఐ కె. వెంకటేశ్వర్ రావు, ఎన్ చంద్రశేఖర్, ఎం. అంజయ్య ఆర్ఐ లను పోలీస్ కమిషనర్ పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించడంతో పాటు, వారికి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం క్లిష్టమైన పరిస్థితుల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రస్తుతం పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి పదవీ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవడంతో పాటు, కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించి వీరు భవిష్యత్తు తరం పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని, ఉద్యోగవిరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించడంతో పాటు, వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని శేష జీవితం కుటుంబ సభ్యులు పిల్లలతో హాయిగా ఆనందోత్సవాలతో జీవితం గడపాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సిసి ఆర్ బి ఇన్స్పెక్టర్ సతీష్, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం, వామన మూర్తి, శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచ లింగం పాటు పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన కలెక్టర్

**సిద్దిపేట :** ప్రతీ ఒక్క ప్రజావాణి దరఖాస్తును పరిష్కరించి శనివారం లోగా ఆన్లైన్లో పొందుపరచాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ఐడిఓసి లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్, అబ్దుల్ హైమద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఉదయం 9:30 గంటల నుండి 10:30 గంటల వరకు జిల్లా అధికారులతో ఇప్పటివరకు ప్రజవాణి కార్యక్రమాల ద్వారా స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారం మరియు పెండింగ్ వివరాలు శాఖల వారీగా రివ్యూ చేసి జిల్లాలోని ప్రజలకు ప్రజావాణి కార్యక్రమం పై సదభిప్రాయం కలిగేలా అధికారులు వారి వారి శాఖలకు వచ్చిన ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేసి ఆయా వివరాలను ఆన్లైన్లో పొందుపరచాలని అన్నారు. ఒకవేళ ఆయా సమస్యలు మీ పరిధిలో లేనట్లయితే ఆ వివరాలను కూడా అర్జీదారుకు స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. సమీక్షా కు హాజరు కానీ జిల్లా అధికారుల నుండి సంజాయితీ కోరాలని కలెక్టరేట్ ఏవో ను ఆదేశించారు. ఈరోజు ప్రజావాణి కార్యక్రమానికి 189 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఇండ్లు కూల్చివే సహించం

**మేడ్చల్ :** పేదల ఇండ్లు కూల్చితే సహించబోమని మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పేదల బతుకులతో చెలగాటాలు ఆడితే ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. జవహర్ నగర్ పోరుబాట శాంపిల్ మాత్రమేనన్న ఎంపీ, తెలంగాణ ప్రభుత్వం పేదలకు అన్యాయం చేయడం ఆపకుంటే యుద్ధానికి పేదల పక్షాన పోరాటానికి నేను సిద్ధమన్నారు. బస్సు యాత్ర, పాద యాత్రలతో పేదలకు నాయకత్వం వహిస్తానని ప్రభుత్వంపై పోరుబాట సాగించి వారికి అండగా ఉంటానని తెలిపారు. బడాబాబుల భారతం పడుతామనుకుంటే హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూల్చడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పేదల ఇండ్లు కూల్చడం మానాలని, పేదలు 20 ఇండ్ల క్రితం నుంచి ఇండ్లు, గుడిసెలు నిర్మించుకున్నవారికి పట్టాలు ఇవ్వాలని, రెగ్యులరైజ్ చేయాలని ఈటెల రాజేందర్ డిమాండ్ చేశారు .

## విదురా బ్లడ్ బ్యాంక్ సీజ్

**ఖమ్మం :** నగరంలోని నెహ్రూ నగర్ లో విదురా వాలంటరీ బ్లడ్ బ్యాంక్ లో అక్రమంగా నిల్వ ఉంచిన రెండు వేల బ్లడ్ శాంపిల్స్,ప్లాస్మా ప్లేట్ లెట్స్ ను డీఎం హెచ్వో కళావతి భాయి,సిబ్బంది సోమవారం సీజ్ చేసారు. బ్లడ్ బ్యాంక్ పేరిట అక్రమంగా బ్లడ్ ను విదురా బ్లడ్ బ్యాంక్ సెంటర్ నిర్వాహకులు అమ్ముకుంటున్నారని అధికారులు నిర్ధారించారు.....

## ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

**జగిత్యాల :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ స్వయంగా స్వీకరించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్. మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 37 పిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి,మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్, వివిధ జిల్లా అధికారులు,తహసీల్దర్లు,కలెక్టరేట్ పర్యవేక్షకులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలి:

**అదిలాబాద్ :** సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్. ప్రజా ఫిర్యాదుల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చి నేరుగా పోలీసు ముఖ్య అధికారికి తమ సమస్యలను విన్నవించుకున్నారు. సమస్యలను విన్న వెంటనే జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి బాధితుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని సూచించారు. బాధితుల సమస్యలను పరిష్కరించినప్పుడే పోలీసు వ్యవస్థ పై వారికి నమ్మకం మరింత పెరుగుతుందని తెలిపారు. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో దాదాపు 73 ఫిర్యాదులు పోలీసు ముఖ్య కార్యాలయానికి విచ్చేసి ప్రజలు అందించబడిన వెసులుబాటును వినియోగించుకున్నారు. అదేవిధంగా సుదూర ప్రాంతాల వారు జిల్లా ఎస్పీని నేరుగా సంప్రదించలేని వారు 8712659973 నెంబర్ కు వాట్సప్ ద్వారా సమాచారం అందించాలని లేదా ఫిర్యాదులను వాట్సాప్ ద్వారా తెలియజేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. పోలీసు ముఖ్య అధికారిని సంప్రదించి ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్న జిల్లా ఎస్పీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీసీ కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, వామన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని నిరుపేదలకు పంచాలని ప్రజావాణిలో దరఖాస్తు



**అగ్నిధార న్యూస్ మంథని :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన దళితులు సోమవారం రోజున పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణు కి దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయం కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ.... మంథని రెవెన్యూ శివారులోని సర్వే నెంబర్ 633 , 634 లో రెడ్డిచెరువు ప్రభుత్వ భూములను నిరుపేద కాకర్లపల్లి దళితులకు పంచి పట్టాలు ఇవ్వాలని అలాగే సర్వేనెంబర్ 600 లో స్మశాన వాటిక పక్కన గల సీలింగ్ భూమిని ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని భూమిని స్వాధీన పరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మంద రాజేందర్ జిల్లా నాయకులు ఏల్పుల సురేష్ బాబు రవి గ్రామస్తులు కుందారపు శ్రీనివాస్ మంథని రామచందర్ బూడిద రమేష్ శంకర్ రవీందర్ అశోక్ దుర్గయ్య రాజశేఖర్ రాజేందర్ సమ్మయ్య రవి తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు



**అగ్నిధారన్యూస్ సుల్తానాబాద్** సుల్తానాబాద్ మండలం ఐతరాజ్ పల్లి, భూపతిపూర్ గ్రామాల్లో సోమవారం ఎమ్మెల్యే విజయ రమణారావు పలు సిసి రోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ కి సంబంధించి ప్రొసీడింగ్స్ అందజేసి ముగ్గులుపోశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేవిజయరమణరావు మాట్లాడుతూ...ఆరు గ్యారెంటీ ల అమలుతోపాటు రైతులకు రుణమాఫీ, సన్న బియ్యం పంపిణీ, సన్నవడ్లకు బోనస్, ఇసుక ఫ్రీ, కటింగులు లేకుండా వడ్ల కొనుగోలు వంటి ఎన్నో సేవలను అందిస్తున్నట్టు చెప్పారు. అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజలు తన పనితీరును, ప్రభుత్వ పథకాలను చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. రాబోయే మూడున్నర సంవత్సరాల కాలంలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలను ముందుకు తీసుకు వెళ్లేందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీకి చెందిన కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, హెసింగ్ ఎంపీడీవో, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులపై పోలీసు అధికారులు సిబ్బంది తక్షణమే స్పందించాలి

**వనపర్తి :** ప్రతి సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజా వాణిలో భాగంగా జిల్లాలో ఈ రోజు వివిధ ప్రాంతాల నుండి 14 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ కి ఫిర్యాదులు అందించారు.ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు.దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## మహా న్యూస్ కార్యాలయంపై దాడి పిరికి పందల చర్య..

– దాడి చేసిన దుండగులను తక్షణమే అరెస్టు చేయాలి..



– **అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** తెలంగాణ ఎస్సీ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక నాయకులు ఆరెల్లి మల్లేష్.. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని మహా న్యూస్ టీవీ ఛానల్ కార్యాలయం పై శనివారం కొందరు రౌడీ మూకలు దాడి చేయడం హేయమైన చర్య అని తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక నాయకులు ఆరెల్లి మల్లేష్ తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధిగా ఉండే పాత్రికేయులపై, కార్యాలయంపై దాడి చేసి ఇతరత్రా ఫర్నిచర్, కార్యాలయం వద్ద ఉన్న కార్లను ధ్వంసం చేయడము పిరికిపందల చర్య అని పేర్కొన్నారు. అంతేకాకుండా కంప్యూటర్స్, సంస్థలో పని చేసే ఉద్యోగులను ఇష్టం వచ్చినట్లు కొట్టి ఛానల్ సిఎండి ఆచూకీ చెప్పాలని భయభ్రాంతులకు గురిచేసిన కిరాయి రౌడీ మూకలను పోలీస్ అధికారులు తక్షణమే అరెస్టు చేయాలని ఆరెల్లి మల్లేష్ ప్రకటనలో తెలిపారు.

## ప్రతి ఉద్యోగికీ పదవీ విరమణ తప్పనిసరి



**అగ్నిధార న్యూస్ గోదావరిఖని** ప్రతి ఉద్యోగికీ పదవీ విరమణ తప్పనిసరి : ఆర్టీసీ డీఎం నాగభూషణం గోదావరిఖని టౌన్ :ప్రతి ఉద్యోగికీ పదవీ విరమణ తప్పనిసరి అని గోదావరిఖని ఆర్టీసీ డీఎం నాగ భూషణం అన్నారు. సుధీర్ఘ కాలం గోదవరిఖని ఆర్టీసీ డిపోలో మెకానిక్‌గా సేవలందించి పదవి విరమణ చేసిన కేతిరెడ్డి బాల్‌రెడ్డికి డీఎంతో పాటు కార్మికసంఘం నేతలు ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. 19 ఏళ్ల పాటు క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, పదవ వీరమణ పొందడం అభినందనీయమన్నారు. పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతిఒక్కరూ పదవీ విరమణ పొందుతారని, వారి భావిజీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వారు కోరారు. అనంతరం వివిధ డిపార్ట్‌మెంట్ల అధికారులు, కుటుంబసభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ ఇంజనీర్ సంధ్యారాణి, ఆర్టీసీ ట్రాఫిక్ సీఐ గీతాకృష్ణ, హెడ్‌క్లర్క్ శంకరయ్య, యూనియన్ నాయకులు డీకే స్వామి, జేఆర్ రెడ్డి, ఆలీబాబా, పద్మావతి, ఇందిరాతో పాటు స్నేహితులు పాల్గొన్నారు.

## ధృతి చందన కు టిపిటి ఎఫ్ పెద్దపల్లి జిల్లా పక్షాన శ్రద్ధాంజలి



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** సూర్యపేట జిల్లా తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం అధ్యక్షులు వీరబోయిన వెంకట్ కుమార్తె ధృతి చందన (16)అకాల మరణం పొందిందని తెలుపుటకు చింతిస్తూ ఈ సందర్భంగా ఆ చిట్టి తల్లి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ, కుటుంబ సభ్యులకు టి పి టి ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆవుల రాజేష్ యాదవ్ జిల్లా కమిటీ సభ్యులు బాలరాజు ఆర్ఎస్ మూర్తి, కె.వి.ఆర్, సమ్మయ్య ,చంద్రమోహన్, సాహిత్ కుమార్,అలీ తదితరులు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఆ కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇవ్వాలని చావు పుట్టుకలు మన చేతుల్లో లేవని ఏది ఏమైనా గుండె నిబ్బరం చేసుకొని తన కుటుంబ సభ్యుల కు ధైర్యంగా ఉండాలని తెలియజేశారు.



## 'కన్నప్ప' విషయంలో ఇలా జరగడం బాధేస్తుంది

మంచు విష్ణు నటించిన కన్నప్ప సినిమా బాక్సాఫీస్ వద్ద కలెక్షన్స్ పెరుగుతున్నాయి. ముఖ్యంగా హిందీ వర్షన్‌లో 80 శాతం సీట్లు ఫిల్ అవుతున్నాయి. ఆపై తమిళనాడులో కూడా మంచి టాక్‌తో రన్ అవుతుంది. తెలుగులో కూడా మ్యాట్నీ, సాయంత్రం షోలు హౌస్‌ఫుల్ అయిపోతున్నాయి. అయితే, తాజాగా మంచు విష్ణు తాజాగా సోషల్‌మీడియాలో విజ్ఞప్తి చేస్తూ పోస్ట్ పెట్టారు. కన్నప్ప చిత్రం పైరసీకి గురవుతుందంటూ విష్ణు ఆవేదన చెందారు. ఎంతో కష్టపడి సినిమాను నిర్మించామని, ఎవరూ పైరసీని ప్రొత్సహించొద్దంటూ విజ్ఞప్తి చేశారు. కన్నప్ప సినిమా పైరసీకి గురైందని నటుడు మంచు విష్ణు తన ఎక్స్ పేజీలో పోస్ట్ చేశారు. ఇప్పటికే సుమారు 30వేలకు పైగానే అనధికారిక పైరసీ లింక్‌లను తమ టీమ్ తొలగించిందని ఆయన పేర్కొన్నారు. పైరసీ అంటే మరొకరి శ్రమను దోచుకోవడమే.. ఇలాంటి చర్య దొంగతనంతో సమానం అవుతుందన్నారు. ఈ విషయంలో చాలా బాధగా ఉందని విష్ణు ఆవేదన చెందారు. ' మన ఇంట్లో పిల్లలకు మనం దొంగతనం చేయమని మనం నేర్పించం. ఇలా ఒక సినిమాను పైరసీలో చూడడం కూడా దొంగతనంతో సమానమే అవుతుంది. దయచేసి ఇలాంటి వాటిని అరికట్టండి. మా 'కన్నప్ప' సినిమాను ఆదరించండి.' అంటూ విష్ణు కోరారు. కన్నప్ప సినిమా మూడురోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ. 58 కోట్లు సాధించినట్లు తెలుస్తోంది. ఫస్ట్ షో డివైడ్ టాక్ వచ్చినప్పటికీ ఈ మూవీలో ప్రభాస్ పాత్రతో పాటు మంచు విష్ణు నటన అద్భుతంగా ఉందంటూ టాక్ బయటకు రావడంతో టికెట్లు బాగానే తెగుతున్నాయి. బుక్‌మైషోలో ప్రతిరోజు సుమారు ఒక లక్షకు పైగానే టికెట్లు సేల్ అవుతున్నాయి.




## మరో ఇంట్రెస్టింగ్ మూవీతో వస్తున్న అల్లరి నరేష్.. ఫస్ట్ లుక్ అదుర్స్

టాలీవుడ్‌లో మంచి టాలెంట్ ఉన్న ఆర్టిస్టుల్లో అల్లరి నరేష్ కూడా ఒకరు. నటన పరంగా ప్రాణం పెట్టి ప్రేక్షకులకి మంచి వినోదం పంచేందుకు ఎంతో ప్రయత్నిస్తుంటారు. తన నటనతో ఎంత నవ్వించగలడో అంతే రీతిలో ఏడిపించగలడు ఈ అల్లరోడు. ఒకప్పుడు కామెడీ సినిమాలే చేసిన అల్లరి నరేష్ ఇప్పుడు జానర్ మార్చి సాలిడ్ కంటెంట్ ఉన్న సినిమాలు చేస్తున్నాడు. ఇప్పుడు అల్లరి నరేష్ తన 63వ సినిమాతో బిజీగా ఉండగా, ఈ మూవీకి సంబంధించి క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్ . అల్లరి నరేష్ తన కెరీర్‌లో సెకండ్ ఇన్నింగ్స్‌ను విభిన్న కథలతో విజయవంతంగా ముందుకు నడిపిస్తున్నాడు. నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. తాజాగా ఆయన మెహర్ తేజ్ దర్శకత్వంలో ఓ నూతన చిత్రంలో నటిస్తున్నారు. ఇది అల్లరి నరేష్ కెరీర్‌లో 63వ చిత్రంగా రూపుదిద్దుకుంటోంది. ఈ రోజు అల్లరి నరేష్ పుట్టిన రోజు సందర్భంగా, సినిమా యూనిట్ టైటిల్ మరియు ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేసింది. ఈ సినిమాకు 'ఆల్కహాల్' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ పోస్టర్‌లో నరేష్ ఆల్కహాలిజం లో మునిగిపోయినట్టుగా కనిపిస్తున్నారు. ఇది ఒక భ్రమ, వాస్తవికత మధ్య నడిచే కథ అని అర్థమవుతోంది. ఈ సినిమాను శ్రీకర స్టూడియోస్ సమర్పణలో, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ మరియు సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రుహాని శర్మ ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తుండగా, గిబ్రాన్ సంగీతాన్ని అందిస్తున్నారు. వివిధ భావోద్వేగాలతో నిండి ఉండే ఈ సినిమా, అల్లరి నరేష్‌కి మరో హిట్‌గా నిలవనుందని సినీ వర్గాలు ఆశిస్తున్నారు. ఇక ఈ రోజు అల్లరి నరేష్ బర్త్ డే కాగా, ఆయనకి సోషల్ మీడియాలో అభిమానుల నుండే కాక సినీ ప్రముఖుల నుండి కూడా పెద్ద ఎత్తున శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.

## 'కుబేర' క్లైమాక్స్ విమర్శలపై కమ్ముల



ధనుష్, అక్కినేని నాగార్జున ప్రధాన పాత్రల్లో విలక్షణ దర్శకుడు శేఖర్ కమ్ముల రూపొందించిన 'కుబేర' తెలుగులో మంచి ఫలితాన్నందుకుంది. రిలీజ్ ముంగిట పెద్దగా హైప్ లేకపోయినా.. తొలి రోజు చాలా మంచి టాక్ రావడంతో సినిమా పుంజుకుంది. తొలి వీకెండ్లో భారీ వసూళ్లు సాధించిన ఈ చిత్రం.. ఆ తర్వాత కూడా డీసెంట్ రన్‌తో కొనసాగుతోంది. రెండో వీకెండ్లో కూడా ఈ చిత్రానికి తెలుగులో మంచి వసూళ్లే వచ్చాయి. ఐతే ఇటు విమర్శకులు, అటు ప్రేక్షకులు ఈ సినిమా గురించి చాలా వరకు పాజిటివ్‌గానే మాట్లాడారు కానీ.. సెకండాఫ్, క్లైమాక్స్ విషయంలో మాత్రం కొంతమేర విమర్శలు తప్పలేదు. సినిమా నిడివి ఎక్కువైందని.. ఒక డిఫరెంట్ క్లైమాక్స్ ఆశిస్తే, హీరో చేతిలో విలన్ చావడం అనే రొటీన్ క్లైమాక్స్‌తో కమ్ముల నిరాశపరిచాడనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ విమర్శలపై శేఖర్ కమ్ముల ఓ ఇంటర్వ్యూలో స్పందించాడు. 'కుబేర' క్లైమాక్స్ గురించి చాలా ఆలోచించాకే.. ఇప్పుడు సినిమాలో ఉన్నది ఖరారు చేశామని కమ్ముల తెలిపాడు. విలన్ చాలా పవర్ ఫుల్ వ్యక్తి అని.. అతడికి వ్యతిరేకంగా సాక్ష్యాలు సేకరించి జైలుకు పంపించినా.. తనకున్న పవర్‌తో ఈ సిస్టంను మేనేజ్ చేసి అతను బయటికి వచ్చేస్తాడని.. ఆ స్థాయి వ్యక్తిని ఒక బిచ్చగాడు ఏమీ చేయలేడని కమ్ముల అభిప్రాయపడ్డాడు. అందుకే దేవా చేతిలో అతను చనిపోవడమే కరెక్ట్ అనిపించిందని చెప్పాడు.




## కిరణ్ అబ్బవరం మూవీ ఫస్ట్ లుక్ విడుదల..

టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం కెరీర్‌లో వైవిధ్యమైన చిత్రాలు చేస్తూ ప్రేక్షకులని అలరిస్తున్నారు. హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా చిత్రాలు చేస్తున్నారు. ఇక ఇప్పుడు ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం %ఖ–=ూవీు%. ఈ చిత్రానికి జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. యుక్తి తర్జా కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాను హాస్య మూవీస్ మరియు రుద్రాంశ్ సెల్యులోయిడ్స్ బ్యానర్లపై రాజేష్ దండ మరియు శివ బొమ్మక్ నిర్మిస్తున్నారు. ఈ రోజు చిత్ర యూనిట్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఇందులో కిరణ్ అబ్బవరం మాస్ అవతారంలో మెరిసాడు. చేతులతో లుంగీ పట్టుకుని స్టైల్‌గా ముందుకు నడుస్తున్న విధానం అభిమానులను ఆకట్టుకుంటోంది. ఆయన వెనుక భాగంలో ఫైర్ ఎఫెక్ట్‌లతో తయారైన హార్ట్ షేప్ బాటిల్స్ డెకరేషన్ బాగుంది. ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే కొన్ని వర్గాలు ఈ పోస్టర్ డిజైన్‌ను ప్రభాస్ నటించిన 'రాజాసాబ్' మూవీ పోస్టర్‌కు పోలికలు ఉన్నాయని అంటున్నారు. ఈ విషయం పై యూనిట్ ఇంకా స్పందించలేదు. ఇక ఈ సినిమాకు చేతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు. కిరణ్ అబ్బవరం %–% చేతన్ భరద్వాజ్ కలయికలో ఇది మూడో చిత్రం.



## మాటిస్తున్నా.. కింగ్‌డమ్‌దే గెలుపు అంటూనే రిలీజ్ వాయిదా

విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ కింగ్‌డమ్. జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో లేటెస్ట్ సెన్సేషన్ భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ మూవీ రెండు భాగాలుగా రానుంది. మొదటి భాగాన్ని మార్చి 28న రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ సినిమా పూర్తి కాకపోవడంతో మే 30కి వాయిదా వేశారు. అప్పటికీ కింగ్‌డమ్‌కు మెరుగులు దిద్దడం కంప్లీట్ కానందున జూలై 4న విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. సరిగ్గా ఇదే రోజు నితిన్ తమ్ముడు చిత్రం విడుదలవుతోంది. అయితే కింగ్‌డమ్ వాయిదా పడటం ఖాయం అంటూ కొద్దిరోజులుగా ప్రచారం జరుగుతోంది. చివరకు అదే నిజమైంది. కింగ్‌డమ్ వాయిదా వేస్తున్నట్లు నిర్మాత నాగవంశీ ట్వీట్ చేశాడు. నేను ఏం పోస్ట్ చేసినా కింగ్‌డమ్ సినిమా గురించి తిట్లు వస్తూనే ఉంటాయని నాకు తెలుసు. మీకు వెండితెరపై ఒక అద్భుతమైన అనుభూతిని అందించేందుకు మా టీమ్ ఎంతగానో కృషి చేస్తోంది. మీకు మాటిస్తున్నా.. కింగ్‌డమ్ చూశాక మీకు కలిగే అనుభూతిని మాటల్లో చెప్పలేనంత గొప్పగా ఉంటుంది. నేను ఎంతో నమ్మితే కానీ ఇలా మాట్లాడనని మీకు తెలుసు. ఎందుకంటే ఏమాత్రం తేడా వచ్చినా మీ క్రియేటివిటీ అంతా నాపై చూపిస్తారు. నేను సినిమా చూసి చెప్తున్నా.. కింగ్‌డమ్‌దే గెలుపు. త్వరలోనే అదిరిపోయే రిలీజ్ డేట్ టీజర్, సాంగ్ అనౌన్స్‌మెంట్‌తో కలుద్దాం అన్నాడు. దీంతో కింగ్‌డమ్ వాయిదా కన్ఫార్మ్ అయిపోయింది.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
RNI TITLE CODE:TELTEL/2024/89359 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com